Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 300 పేజీలు 8 వెల : 5 మంగళవారం 01 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతం..
# ఆనంద్ మహీంద్రా ప్రశంసలు





ముంబయి: ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి ఆయన సంతోషిస్తారని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ని గిరిజనుల వేషధారణ, భారతదేశంలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు వివరించారు.మరోవైపు ఈ నెల 29న కూడా కూడా ఆనంద్ మహీంద్రా 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు పెట్టారు. 'పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్' అంటూ వీడియో పెట్టారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు. పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు 'మేడ్ ఇన్ ఏపీ' ఉత్పత్తి చేరడం, ప్రపంచవ్యాప్తంగా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

## పెట్టుబడులతో మారనున్న రూపురేఖలు
## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన లోకేశ్



**విశాఖపట్టణం:**విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్ గా మార్చుతామని, విశాఖ రీజియన్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు.. ఆర్థికవృద్ధిలో విశాఖను దేశంలోనే ఐదవ స్థానంలో నిలపాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. విశాఖను ఒక బ్రాండ్ గా మార్చుతాం.. విశాఖలో 2029లోపు 5 లక్షల ఐటీ- ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టం చేశారు.. అనకాపల్లి జిల్లా పర్యటన కోసం.. విశాఖకు వచ్చిన ఆయన.. పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయంగా విశాఖ ఎప్పుడూ మమ్మల్ని ఆదరిస్తూనే వుంది... 2019లో రాష్ట్రం అంతా ఒక విధమైన ఫలితం వస్తే.. ఇక్కడ టీడీపీ గెలిచింది.. 2024 ఎన్నికల మెజారిటీలో నాదే రికార్డు అనుకున్నా.. గాజువాక, భీమిలిలో నాకంటే ఎక్కువ మెజారిటీలు రావడం ఇక్కడ ప్రజల ఆదరణకు నిదర్శనంగా అభివర్ణించారు.. విశాఖలో అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుంది.. హైడ్రో పవర్ గేమ్ చేంజర్ కానుంది అన్నారు మంత్రి లోకేష్.. గతంలో వెళ్ళిపోయిన లులూ గ్రూప్ మళ్ళీ ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సిద్ధం అవుతోందని వెల్లడించారు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో విశాఖ రూపు రేఖలు మారిపోనున్నాయి.. అంతర్జాతీయ సదుపాయాలతో మరిన్ని స్టేడియాలను నిర్మాణం చేస్తాం అన్నారు.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలతో విశాఖ కూడా అంతర్జాతీయ నగరంగా మారుతుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు..లోకేశ్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా

మిగతా 2లో

## సెలవుల్లో పనిచేసిన రిజిస్ట్రార్ కార్యాలయాలు



### దాదాపు 16 కోట్ల ఆదాయం సమకూరినట్లు అంచనా

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఆది, సోమవారాల్లో సెలవు రోజులైనా కూడా పనిచేశాయి. 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 30, 31 చివరి రోజులు కావటంతో ఈ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో సిబ్బంది ఉగాది పండుగ, రంజాన్ పండుగ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి విధులు నిర్వర్తించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్లను నిర్వహించారు. శనివారం అమావాస్య కావటంతో ఆదివారం ఉగాది పండుగ రోజు కొన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇక సోమవారం రంజాన్ పండుగ రోజు కూడా స్వల్ప సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఉగాది పండుగ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 8 కోట్ల రూపాయల ఆదాయం రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రభుత్వానికి సమకూరింది. ఇందులో 2 కోట్ల ఆదాయం గుంటూరు జిల్లా నుంచి వచ్చింది. సాధారణ రోజుల్లో రోజుకు 30 కోట్లకుపైగా ఆదాయం ప్రభుత్వానికి ప్రతి రోజు రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి వస్తుంది. అయితే, ఆ మేర ఆదాయం రాకపోయినప్పటికీ సెలవు రోజుల్లో కొంత మేరకు ఆదాయం వచ్చిన-ట్ల÷టెంది. రెండో రోజున కూడా ఇదే విధంగా 8 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# యువత కోసం పవన్ తపన

### ఉత్తరాంధ్రకు పెట్టుబడులే లక్ష్యం
### మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



విశాఖపట్టణం:యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్తరాంధ్రకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం -2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించదనికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు-కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు..

గత ప్రభుత్వంలో విశాఖపట్నరంలో లాండ్ అదర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వసం చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.. కానీ లభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## తిరుపతిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**తిరుపతి:**తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీసులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైన వారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమం జనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికా రులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.



## అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు
### తులం ధర లక్షకు చేరుకుంటుందని అంచనా

2లో



## రాజీవ్ యువ వికాస్ పథకం
# గడువు పొడిగింపు

### 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
### అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ-సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ

మిగతా 2లో



# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

### దారిద్ర్యరేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి
### హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**సిమ్లా:** ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి

మిగతా 2లో

# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు- అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు

న్యూఢిల్లీ: బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని ఓ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని ఆ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టు-బడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రి-టైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టు-బడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

# రాజీవ్ యువ వికాస్ పథకం
# గడువు పొడిగింపు

యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు.
దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.
ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను
అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

**హైదరాబాద్:** కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

# ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలి.

**ఉత్తేజిత ప్రతినిధి .... నందికొట్కూరు...మార్చి 31**




ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పట్టణం లోని పెద్ద మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా మసీదుల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. రంజాన్ సందర్బంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్యే, అధికారులు టీడీపీ నాయకులు హాజరయ్యారు. మొల్ల తాటిపాడు మహబూబ్ సాహెబ్, కౌన్సిలర్ జాకీర్ హుసేన్ లు స్వాగతం పలికారు.కార్యక్రమం లో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, కాతా రమేష్ రెడ్డి, పలుచాని మహేష్ రెడ్డి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ బేబీ, సీఐలు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి, టీడీపీ నాయకులు జమీల్, రవీంద్ర రెడ్డి, రమేష్, బ్రాహ్మయ్య ఆచారి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ వివాదం

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంప్లిమెంటరీ పాస్‌లు కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంఛైజీని బెదిరిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియాన్ని వదిలిపెట్టే అవకాశం ఉందని కొన్ని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇకపోతే ఈ విషయంపై తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై సీఎంఓ కార్యాలయం అధికారులు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో ఐఈఆ బెదిరించిందో లేదో అనే అంశంపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించారు. ఈ అంశాన్ని విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసారు. అయితే, ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ హెచ్చరికలు చేసారు. ఐపీఎల్ టికెట్లు, పాస్‌ల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్ఆర్‌హెచ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఉచిత టికెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్‌రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది.ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10శాతం కాంప్లిమెంటరీ టికెట్లు- కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థం ఉన్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు- కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఈ ఏడాది దాని సామర్థం 30 మాత్రమే అని పేర్కొంటూ... అదనంగా మరో 20 టికెట్లు- కేటాయించాలని అడిగారని తీవ్ర ఆందోళన



వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత మ్యాచ్ సందర్భంగా ఎఫ్-3 బాక్సుకు తాళాలు వేశారని తెలిపారు. ఈ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో హెచ్‌సీఏ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి హెచ్‌సీఏకు ఒప్పందం ప్రకారం 10శాతం ఉచిత టిక్కెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా 50 టిక్కెట్ల సామర్థం ఉన్న కార్పొరేట్ బాక్స్‌ను హెచ్‌సీఏకు కేటాయించారు. కానీ ఈ ఏడాది, ఆ బాక్స్ సామర్థం 30కి తగ్గిందని చెప్పి, అదనంగా మరో 20 టిక్కెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ డిమాండ్ చేసింది. దీనిపై చర్చిద్దాం అని ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు సూచించగా.. ఒక మ్యాచ్ సందర్భంగా హెచ్‌సీఏ అధికారులు వారి కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేశారు. చివరకు 20 టిక్కెట్లు ఇస్తేనే తాళం తీస్తామని హెచ్‌సీఏ ఒత్తిడి తెచ్చిందని ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఈ లేఖలో గత రెండు సంవత్సరాలుగా హెచ్‌సీఏ పాసులు ఇచ్చినా సరే.. అదనంగా మరికొన్నిపాసులు ఇవ్వాలని వేధిస్తోందని ఆరోపించారు. ఉప్పల్ స్టేడియంలో ఆడడం ఇష్టం లేకుండా హెచ్‌సీఏ ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తోందని.. ఈ విషయాన్ని బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌తో చర్చించి మరొక హోమ్ గ్రౌండ్ కోసం ఆలోచించాల్సి రావొచ్చని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై హెచ్‌సీఏ వెంటనే స్పందించింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం అధికారిక ఇమెయిల్ ద్వారా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అసత్యమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హెచ్‌సీఏ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ఈ
రకమైన ప్రచారం చేస్తున్నారని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం తెలిపింది. సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో ప్రచారమవుతున్న వార్తల్లో వాస్తవం లేదని అధికారులు అంటున్నారు. ఒకవేళ నిజంగానే ఈమెయిల్స్ వచ్చుంటే.. ఆ సమాచారం హెచ్‌సీఏ లేదా ఎస్ఆర్‌హెచ్ అధికారిక ఈమెయిల్స్ నుంచి కాకుండా గుర్తు తెలియని ఈమెయిల్స్ నుంచి లీక్ చేయడం వెనుకున్న కుట్ర ఏంటి?. హెచ్‌సీఏ-ఎస్ఆర్‌హెచ్ ప్రతిష్టను తీసేందుకు కొందరు పనిగట్టు-కొని చేస్తున్న దుష్ప్రచారమని అన్నారు. ఈ -మెయిల్స్ నకిలీవా, నిజమైనవా? తెలుసుకోవడానికి ఎస్ఆర్‌హెచ్ నుంచి కూడా మీడియా స్పష్టమైన వివరణ తీసుకోవాలని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

**హైదరాబాద్:** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ (డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటు-ంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలు చేయకపోవడంతో తమ కుటు-ంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు.ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరి బీచ్‌రోడ్డులోని హోటల్ నోవాటెల్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

# హెచ్‌సియూ భూమలు వేలం తగదు

హైదరాబాద్: హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు వేలం వేయాలనన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర బోగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తప్పు పట్టారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. హైదరాబాద్ పర్యావరణానికి ఇతోధికంగా తోడ్పాటును అందిస్తున్న ఈ ప్రదేశాలను రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ 400 ఎకరాల భూమిని వేలం వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం..విద్యార్థులను అణచివేయడం.. చెట్లను నరికివేయడంతోపాటు- పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ తరహా చర్యలను తెలంగాణలో కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలోని వందలాది ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం వేలం వేయడం ద్వారా ఆ ప్రాంతంలోని గొప్ప వృక్షజాలంతోపాటు- జంతుజాలాన్ని నిర్లక్ష్యంగా తుడిచిపెట్టుకు పోవడం ఖాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన జాతీయ పక్షులు - నెమళ్ళు అర్ధరాత్రి ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్నప్పుడు వాటి కేకలు వినడం హృదయ విదారకంగా ఉందన్నారు. హెచ్‌సియు వంటి ప్రఖ్యాత సంస్థలను ఆక్రమించుకుంటూనే..విద్యార్థుల గొంతులను దారుణంగా నొక్కేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి నాలుగు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఈ భూమల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను ఉప సంహరించుకోవాలని బిజపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్‌సియూ భూములు అమ్మి అప్పులు కట్టాలనే నీచమైన ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిన ప్రముఖ విశ్వవిద్యాలయంలో రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్శిటీ- భూముల వేలాన్ని విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళుతోందని అన్నారు. హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చిందని అన్నారు.



# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

**ముంబై:** జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది.. ప్రధాని మోదీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు ముందుగా తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారని.. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారని సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నానని కూడా సంజయ్ రౌత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు. అయితే అప్పట్లో ఎలాంటి విమర్శలు రాలేదు. కేవలం మోడీ సందర్శించడంతోనే సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
దినపత్రిక

## సంపాదకీయం

# చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు,తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావాసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి. లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగుణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల

కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్‌ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు.

తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు.



# ‘పి4’తో పేదరికం పోతుందా...!?

ఉత్తేజిత ప్రతినిధి,:రాష్ట్రంలో చాలా రోజుల నుంచి ‘పి4’పై ప్రచారం జరుగుతోంది. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి ‘చంద్రబాబునాయుడు’ ఎక్కడకు వెళ్లినా దీని గురించే ప్రస్తావిస్తున్నారు. దీంతో చాలా మందికి దీనిపై ఆసక్తి నెలకొంది. కొద్దిగా ఆసక్తి ఉన్న వారు..దీనిపై ఒకొరినొకరు ప్రశ్నలు వేసుకుంటున్నారు. అసలు ఏమిటీ ‘పి4’ అని..అయితే..దీనికి ఈరోజు ముఖ్యమంత్రి ‘చంద్రబాబు’ వివరంగా సమాధానం చెప్పారు. ‘పి4’ అంటే ‘పబ్లిక్’, ప్రవేట్, పీపుల్,ప్రావర్టీ. ఈ నాలుగు పదాల కలయికతో ఒక కొత్త పథకం మొదలవబోతోంది. ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలు, వ్యక్తులతో కలసి పేదరికంలో ఉన్న ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడం కోసం చేసే యత్నమే ‘పి4’. దీని ద్వారా రాష్ట్రంలో పేదరికంలో మగ్గుతున్న దాదాపు 35 లక్షల మందిని పేదరికం నుంచి బయటకు తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. సమాజంలో ఆర్థికంగా ఎదిగిన వారు, విదేశాల్లో ఉన్న వారి సహకారంతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలన చేయాలనేది ప్రభుత్వం ఆలోచన. ‘ఉగాది’ రోజు ముఖ్యమంత్రి ‘చంద్రబాబునాయుడు’, ఉపముఖ్యమంత్రి ‘పవన్ కళ్యాణ్’, ఇతర మంత్రులతో కలసి ఈ పథకం వివరాలను వెల్లడిరచారు. అయితే..ఈ పథకాన్ని ఎలా అమలు చేయబోతున్నారో..ముఖ్యమంత్రి తరువాత వెల్లడిస్తానని సభాసాక్షిగా చెప్పారు. అయితే..ప్రస్తుతం వెల్లడ్కెన వివరాల ప్రకారం పేదరికంలో ఉన్నవారిని ప్రభుత్వం, ప్రవేట్ వ్యక్తులు ఆదుకుని..వారిని పేదరికం నుంచి బయటకు తేవడమే లక్ష్యం. అయితే..ఈ పథకం అమలులో ఎవరినీ బలవంతం చేయరు. సమాజంలో ఆర్థికంగా బలోపేతం అయిన వారు..వారంత వారే స్వచ్ఛందంగా వచ్చి సహాయం చేయడం. ముఖ్యమంత్రి ‘చంద్రబాబునాయుడు’ ఈ పథకంతో 2047 నాటికి రాష్ట్రంలో పేదలే లేకుండా చేస్తామని చెబుతున్నారు. అయతే..ఆయన ఆలోచనలు ఉన్నతమైనవే. అయితే ఇది ఎంతవరకు సాధ్యం అవుతుందో తెలియదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ప్రతి ప్రభుత్వం తమ లక్ష్యం పేదరికం రూపు మాపటమే..లక్ష్యమని చెబుతూ వస్తున్నాయి. దేశాన్ని సుధీర్ఘంగా పాలించిన ‘కాంగ్రెస్’, ఇటీవల కాలంలో వరుసగా అధికారంలో ఉంటోన్న ‘బిజెపి’ , గతంలో అధికారంలో ఉన్న ‘జనతాదళ్’ పార్టీలు..ఇవన్నీ పేదలను ఉద్ధరిస్తామనే చెప్పాయి. కానీ ఆచరణలో మాత్రం విఫలం అయ్యాయి. దేశంలో ఇప్పటికీ తినడానికి తిండిలేని వారు ఎందరో..? రెక్కాడితేకానీ..డొక్కాడని వారు..ఎందరో...? ఒకపూట తింటే..రెండోపూట ఏమిటో..అనే వారు ఎందరో..? ప్రభుత్వం ఇచ్చే బియ్యం, గోధుమల కోసం ఇప్పటికీ క్యూలు కట్టేవారెందరో..? దేశంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా..ఎంత మంది గొప్ప నాయకులు ప్రధానులు అయినా..పేదల బతుకుల్లో మార్పురాలేదన్నది పచ్చి నిజం. ఉన్నవాడు..మరింత ఉన్నవాడుగా మారిపోతుంటే..పేదవాడు..మరింతగా పేదరికంలో కూరుకుపోతున్నాడు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పేదరికం రూపుమాలనే ముఖ్యమంత్రి లక్ష్యం ఉన్నతమైనదే. అయితే..ఆచరణలో అది సాధ్యం అవుతుందా..? అనే ప్రశ్న పలువర్గాల నుంచి వస్తోంది. ఉన్నవాడు..మరింతగా పేదవాడ్ని దోచుకుంటున్నాడే కానీ..పేదరికాన్ని రూపుమాలని చూడడం లేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి చెబుతోన్న ‘పి4’ ప్రకారం ప్రభుత్వం తన వంతుగా..సంక్షేమపథకాలను ప్రకటించి.. వారికి అందిస్తుంది. లేదా వారి ఎకౌంట్లలో మరిన్ని సొమ్ములు వేస్తుంది. లేదా..మరింతగా బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు అందిస్తుంది. అంతే కానీ..నిర్ధిష్టంగా పేదరికాన్ని రూపుమాపే చర్యలు ఏమీ తీసుకోదు. అదేవిధంగా ప్రవేట్ సంస్థలు తమ లాభాలను వదులుకుని వారు పేదవారికేమీ సహాయం చేయరు. ఒకప్పుడు వందలకోట్ల వ్యాపారాలు చేసే వ్యాపారస్తులు ఇప్పుడు లక్షల కోట్లకు ఎలా ఎగబాకాలో ఆలోచిస్తారే కానీ..వారు..పేదల కోసం ఎందుకు ఆలోచిస్తారు. ఒకవేళ వాళ్లు వారి కోసం ఆలోచించారంటే..దాని వెనుక వారి వ్యాపార ప్రయోజనాలు తప్పక ఉంటాయి. వారి వ్యాపార ప్రయోజనాలు ఉన్నాయంటే..అవి తప్పకుండా పేదలకు హాని చేసేవే. వారిని మరింతగా పేదరికంలోకి నెట్టేవే. ఈ ప్రవేట్ సంస్థలు కార్పొరేట్ రెస్పానిబులిటీ కింద కొన్ని నిధులను కేటాయిస్తున్నాయి.

అయితే..ఇప్పుడు అవి తాము పేదలకు భారీగా నిధులు కేటాయిస్తున్నాం కాబట్టి తమకు ప్రభుత్వం నుంచి మరిన్ని మేళ్లు చేయాలని, నిధులు కేటాయించాలని, సబ్సీడీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తాయి. దీని ద్వారా మళ్లీ పేదలకే నష్టం. తమ లాభాలను తగ్గించుకుని ఇవి పేదలకు మేలు చేసే అవకాశమే లేదు. అయితే..కొందరు ప్రవేట్ వ్యక్తులు, విదేశాల్లో ఉన్నవారు, దేశంలో మంచి మనస్సు ఉన్నవారు..ఈ పథకం కింద కొంత సొమ్ములను ఖర్చు చేయవచ్చు. మొత్తం మీద చూస్తే..ముఖ్యమంత్రి ఆలోచనలు ఉన్నతంగా ఉన్నా..అమలులో అవి ఎంత వరకు ఫలితాలను ఇస్తాయో చూడాలి.

# ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనుల పరిశీలన




తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 31.



ఒంటిమిట్ట ఏకశిలానగరంలో ఏప్రిల్ 05 నుండి ఏప్రిల్ 15 వరకు జరుగనున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనులను టిటిడి జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం పరిశీలించారు. వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్, ఎస్పీ శ్రీ.ఈ జీ అశోక్ కుమార్ లతో కలసి సోమవారం కల్యాణ వేదిక ప్రాంగణాన్ని టిటిడి జేఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరిన జేఈవో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక పక్కన ఉన్న పీఏసీ బిల్డింగ్ పనులను పరిశీలించారు. ఏప్రిల్ 11వ తేదీన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కడప ఎయిర్ పోర్ట్ నుండి ఒంటిమిట్ట కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకోనున్న నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రానున్న మార్గాలలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో చర్చించారు. బాకారాపేటలో పార్కింగ్ రోడ్ డైవర్షన్ మార్గాలను, భక్తులు ప్రవేశించే, నిష్క్రమణ మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాలరీలలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, సీతారాముల కళ్యాణం ముత్యపు తలంబ్రాలు ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో గ్యాలరీల నుండి బయటకు వచ్చేలా అత్యవసర మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద పెండింగ్ పనులు, మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 2 వేల మంది పోలీసు సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి తొక్కిసలాటలకు అవకాశం లేకుండా క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కల్యాణ వేదిక ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన పలు సూచనలకు తగ్గట్లుగా అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక, పోలీసు, అన్నప్రసాదాలు పంపిణీకి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జేఈవో సూచించారు. అనంతరం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ, పోలీసు, టిటిడి అధికారుల సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టిటిడి సీఈ శ్రీ సత్యనారాయణ, ఎస్ ఈలు శ్రీ వేంకటేశ్వర్లు, శ్రీ మనోహర్, కడప ఆర్డీవో శ్రీ జాన్ ఎర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీమతి సాయి శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్లకీపై మోహినీ అవతారంలో శ్రీ కోదండరాముడు

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 31.



తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం ఉదయం మోహినీ అవతారంలో శ్రీరామచంద్రుడు పల్లకీలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు.

ఉదయం 8 గంటలకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మోహినీ అవతార వృత్తాంతం భాగవతంలో రమణీయంగా వర్ణింపబడింది. సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుంది. దానిని పంచుకోవడంలో కలహం తప్పదు. ఆ కలహాన్ని నివారించి, అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీనులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో ప్రకటిస్తున్నాడు.

తరువాత ఉదయం 9.30 గంటలకు గరుడ పాదుకల ఊరేగింపు ఆలయ నాలుగు మాడ వీధులలో ఘనంగా జరిగింది. ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. రాత్రి 7 నుండి 10 గంటల వరకు గరుడసేవ అత్యంత వేడుకగా జరగనుంది. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ రవి, సూపరింటెండెంట్ శ్రీ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ సురేష్ పాల్గొన్నారు.






# బ్రెస్ట్‌లో కణితులు ఉంటే క్యాన్సర్ వచ్చినట్లేనా..

రొమ్ముల్లో క్యాన్సర్ ఉంటే కణుతులు ఉంటాయి. అయితే, కణుతులన్నీ క్యాన్సర్ అనుకోవచ్చా.. ఇవి ఎందుకొస్తాయి. దీనికి కారణాలు ఏంటో డాక్టర్ సుధా సిన్హా, క్లినికల్ డైరెక్టర్ అండ్ మెడికల్ అంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలజీ హెమటాలజీ, కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ, హైదరాబాద్ చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఫైబ్రోసిస్టిక్ మార్పులు.. హార్మోన్ల మార్పుల వల్ల మన బాడీలో మార్పులు వస్తాయి. వీటి కారణంగా రొమ్ములో గడ్డలు ఏర్పడతాయి. దీనిని ఫైబ్రోసిస్టిక్ మార్పులు అంటారు. హార్మోన్ల మార్పుల వల్ల వచ్చే కణితుల వల్ల క్యాన్సర్స్ రావు. రొమ్ములు హార్మోన్ల మార్పులతో మారుతుంటాయి. ఈ రకమైన రొమ్ము గడ్డలు రొమ్ములోపల ఓ ముద్దలా కనిపిస్తాయి. తాకిన గడ్డలుగా ఉండొచ్చు. రొమ్ము కణితులు ప్రమాదకరం కానప్పటికీ, అవి ఇబ్బందిగా మారతాయి.

ఫైబ్రోడెనోమాస్.. ఇది మరో రొమ్ము కణితి. క్యాన్సర్ లేనిది. ఇవి రొమ్ములోని ముద్దలు. తాకినప్పుడు కదులుతాయి. అవి గుండ్రంగా ఉంటాయి. తాకినప్పుడు మృదువుగా అనిపిస్తాయి. ఈ కణితులు సాదారణంగా యువతుల్లో కనిపిస్తాయి. ముఖ్యంగా 20 ఏళ్ళ బాలికల్లో ఇవి సర్వసాదారణం నొప్పిలేని గడ్డలు కనిపిస్తే డాక్టర్స్‌ని కలవడం ముఖ్యమని గుర్తించండి.

**బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు..**

తిత్తి.. తిత్తి అనేది రొమ్ము కణజాలంలో ద్రవంతో నిండి ఉంటుంది. ఇవి రొమ్ములో గుండ్రంగా, అండాకారంలో ఉంటాయి. చిన్నగా ఉంటాయి. కొంతమందిలో పెద్దగా ఉంటాయి.. పరీయిడ్స్, హార్మోన్ల మార్పుల కారణంగా ఈ తిత్తులు ఏర్పడతాయి. మీకు దీని వల్ల నొప్పిగా ఉంటే మీరు మీ డాక్టర్‌ని కలవొచ్చు. తిత్తి వల్ల ఇబ్బంది ఉంటే డాక్టర్స్ వాటిని పరీక్షించి తొలగిస్తారు.

అడెనోసిస్.. ఇది తల్లిపాలను ఉత్పత్తి చేసే గ్రంథి కుంచించుకుపోయినప్పుడు వస్తుంది. దీని సైజుని పెంచి రొమ్ములో గడ్డలు ఏర్పడేలా చేస్తుంది. అలాగే మంచి కొవ్వు కూడా వస్తుంది. గ్రంధి కణజాలంలో ఈ తేడా ఎప్పుడూ క్యాన్సర్‌కి కారణం కాదు. మీ రొమ్ములు పెద్దగా ఉన్నట్లనిపిస్తే మీరు ట్రీట్‌మెంట్ కోసం డాక్టర్‌ని సంప్రదించొచ్చు. గాయాలు... రొమ్ముపై తాకిన గాయలు రొమ్ములో గడ్డలకి కారణమవుతాయి. గాయపడిన ప్రదేశంలో రక్తం గడ్డ కట్టడం, కణాలతో సమస్యలు వంటివి కారణాలు. ఇలా కనిపిస్తే వెంటనే ట్రీట్‌మెంట్ తీసుకోవాలి. గడ్డలు కనిపిస్తే.. చాలా మంది రొమ్ములో గడ్డలు కనిపించినప్పుడు బాధపడతారు. డాక్టర్ దగ్గరికి వెళ్ళకముందే క్యాన్సర్ అని భయపడతారు. ఇలాంటివి మానసికంగా బలహీనపరిచి ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. అందుకే, రొమ్ములో గడ్డలని గమనిస్తే వెంటనే డాక్టర్‌ని కలిసి చెకప్ చేసి ట్యూమర్ ఏంటో తెలుసుకుని ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు.




# నెగెటీవ్ ఎనర్జి వస్తుంది..

ఇంటిని ఎలా పడితే అలా ఉంచొద్దు. దీని వల్ల కొన్ని నష్టాలు ఉంటాయి. అదే విధంగా, గుమ్మంలో కొన్ని వస్తువులు పెట్టకపోవడమే మంచిది. అవేంటో చూద్దాం. ఇంటి గుమ్మం లక్ష్మీని ఆహ్వానించే భాగమని చెప్పొచ్చు. అందుకే, ఇంటి ముందు భాగమైన గుమ్మాన్ని సరిగ్గా ఉంచాలి. అంతేకాకుండా, కొన్ని వస్తువులు పెట్టకుండా చూసుకోవాలి. లేదా వీటిని పెడితే చాలా నెగెటీవ్ వైబ్రేషన్స్ వస్తాయి. మరి అలా గుమ్మం ముందు పెట్టకూడని వస్తువులు ఏంటో చూద్దాం. ఇంటి గుమ్మం ఎప్పుడు ఎప్పుడు కూడా వెలుగు ఉండాలి. చీకటి అస్సలు ఉండకూడదు. దీని వల్ల నెగెటీవ్ ఎఫెక్ట్ వస్తుంది. ఎక్కువగా వెలుతురు ఉండేలా చూడండి. వీలైతే కొన్ని లైట్స్ పెట్టడం మంచిది. ఇంటి ముందు ముళ్ళు, ముళ్ళ చెట్లని పెట్టకూడదు. కాక్టస్, గులాబీ వంటి వాటిని పెట్టకపోవడం మంచిది. వీటి బదులు పూల మొక్కలు పెట్టొచ్చు. అయితే, గులాబీ మొక్కలు పెట్టకూడదు. వీటిని కూడా గుమ్మానికి ఎదురుగా కాకుండా పక్కన పెట్టాలి. అలానే, సాధారణంగా ఎండిన, వాడిపోయిన మొక్కలు పెట్టకపోవడం మంచిది. దీని వల్ల దురదృష్టం వస్తుంది. ఇంటి గుమ్మంలో, ముందు తలుపు దగ్గర అద్దాలు పెడతారు. ఇది నెగెటీవ్ ఎనర్జీని తీసుకొస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, అద్దాలు, గాజు పదార్థాలు ఉండకుండా ముందు నుంచీ జాగ్రత్తగా ఉండాలి. అదే విధంగా ఇంటికి ఎదురుగా కత్తులు, గొడ్డల్లు, గునపాల వంటివి పెట్టకపోవడమే మంచిది. దీని వల్ల ప్రమాదాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని స్టోర్ రూమ్‌లో ఓ మూలన పెట్టేస్తే మంచిది.

విరిగిన వస్తువులని ఇంటి ముందు పెట్టడం అంత మంచిది కాదు. దీని వల్ల అశుభం. దీని వల్ల జీవితంలో సమస్యలు వస్తాయని పండితులు చెబుతారు. అయితే, అలా కాకుండా విరిగిన వస్తువులని ఎప్పటికప్పుడు పారేయడమో, పక్కన పెట్టడమో చేయడం మంచిది. అదే విధంగా, చాలా మంది చెప్పులని ఇంటి గుమ్మానికి ఎదురుగా పెడతారు. కానీ, అలా అస్సలు పెట్టకపోవడమే మంచిది. అందుకే గుమ్మానికి పక్కన పెట్టడం మంచిది. ఈ చెప్పులని ఎలా పడితే అలా పారేయకుండా ఓ స్టాండ్ తీసుకుని చక్కగా అమర్చాలి. చెత్తను ఇంటి గుమ్మంలో, తలుపు దగ్గర అస్సలు పెట్టొద్దు. ఇది అంతగా మంచిది కాదు. ఇది నెగెటీవ్ ఎనర్జీని తీసుకొస్తుంది. అందుకే ఇంటి ముందు పెట్టకుండా వెనకాల పెట్టడం మంచిది. అదే విధంగా, చెత్తని కూడా ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మంచిది.





# మొటిమలు ఇబ్బంది పెడుతున్నాయా..

మొటిమలు.. సౌందర్యపరంగా అమ్మాయిలు, అబ్బాయిలను ఎక్కువగా ఇబ్బందిపెట్టే సమస్య ఇది. కాలుష్యం, శరీరంలో వేడి, అధిక సెబమ్ విడదల కావడం, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపాలు, జన్యుపరమైన సమస్యలు వంటి కారణాల వల్ల మొటిమల సమస్య ఎక్కువగా ఇబ్బందిపెడుతుంది. మొటిమలు, మొటిమల కారణంగా వచ్చే మచ్చలు మిమ్మల్ని అందవిహీనంగా మారుస్తాయి. మొటిమల సమస్యకు చెక్ పెట్టడానికి, చాలా మంది ఎక్స్‌టర్నల్ కేర్ మాత్రమే తీసుకుంటారు. అయితే ఇది మాత్రమే పరిష్కారం కాదు. మొటిమలను మాయం చేయడానికి.. మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఈ చర్మ సమస్యలను నివారించాలంటే ముందుగా శరీరాన్ని బాగా హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. అదనంగా, రోజువారీ ఆహారంలో కొన్ని పోషకాలను చేర్చుకోవాల్సి ఉంటుంది. ఆ పోషకాలు ఏంటో, ఏయే ఆహారాల్లో ఎక్కువగా ఉంటాయో ఈ స్టోరీలో చూసేయండి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మం మంట, వాపును తగ్గిస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మంలో సెబమ్ స్రావాన్ని సాఫీగా ఉంచి.. మొటిమలు, ఓపెన్ పోర్స్‌ను నివారిస్తుంది. ఓమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని హైడ్రేట్‌గా, మృదువుగా ఉంచుతాయి. సాల్మన్, మారికేలా, సార్డినెస్, అవిసె గింజలు, చియా గింజలు, వాల్‌నట్‌లు, ఆలివ్ నూనె, అవకాడోలో ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. మీరు మొటిమల సమస్యతో బాధపడుతుంటే.. మీ డైట్‌లో ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ రిచ్ ఆహారం కచ్చితంగా తీసుకోవాలి. ఈ టిప్‌తో పింపుల్స్ మాయం..! జింక్ రిచ్ ఫుడ్స్.. జింక్ చర్మంలో సెబమ్ ఉత్పత్తిని నియంత్రించి.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, చర్మంపై చికాకు, దురద వంటి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. జింక్‌లో గాయాలను నయం చేసే గుణాలు పుష్కలంగా ఉంటాయి. జింక్ చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. గుమ్మడికాయ గింజలు, శనగలు, చిక్కుళ్లు, నట్స్, తృణధాన్యాలు, పాల ఉత్పత్తులు వంటి ఆహార పదార్థాల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని మన డైట్‌లో చేర్చుకుంటే.. మొటిమలు, చర్మం మంట తగ్గుతుంది. యాంటీఆక్సిడెంట్స్.. యాంటీఆక్సిడెంట్లు మన శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. తద్వారా చర్మానికి నష్టం జరగకుండా, మొటిమలు రాకుండా ఉంటాయి. కెమికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించి, వాపులను తగ్గిస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆహారాలలో ఈ యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. సిట్రస్ పండ్లు, స్ట్రాబెర్రీలు, కీవీ పండు, క్యాప్సికమ్, గ్రీన్ టీ, ముదురు ఆకుపచ్చ ఆకు కూరలు, ఆకు కూరల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ప్రో–బయోటిక్స్.. మన గట్ ఆరోగ్యంగా ఉండే.. చర్మమూ ఆరోగ్యంగా ఉంటుంది. గట్‌లోని మంచి బ్యాక్టీరియా, జీర్ణ ఎంజైమ్‌లు బ్యాలెన్స్‌లో లేనప్పుడు వాపు వస్తుంది. ఈ వాపులు మొటిమలు వంటి చర్మ సమస్యలను కూడా ప్రేరేపిస్తాయి. వీటిని నివారించాలంటే ప్రో–బయోటిక్ ఫుడ్స్ తీసుకోవడం చాలా అవసరం. సూక్ష్మపోషకాలను పెంచుతుం, ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది, చర్మ సమస్యలను నివారించవచ్చు. పెరుగు, పచ్చళ్లు, మజ్జిగ, కిమ్చి, ఇతర పులియబెట్టిన ఆహార పదార్థాల్లో ప్రో బయోటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. చర్మం ఆరోగ్యంగా ఉండటానికి, శరీరం హైడ్రేట్‌గా ఉండటే చాలా ముఖ్యం. చర్మం హైడ్రేట్‌గా ఉంటే.. సెబమ్ స్రావం అదుపులో ఉంటుంది. తద్వారా మొటిమలను నివారించవచ్చు. మీ డైట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారం పదార్థాలను ఎక్కువగా తీసుకోండి. కీరా, పుచ్చకాయ, కమల, సెలరీ వంటి ఆహార పదార్థాలను తీసుకోండి. వీటిలో పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి.

# రంధ్రాలు పోతాయి..

ముఖంపై రంధ్రాలు ఉంటే వాటిని కనిపించకుండా ఉండేందుకు కొంతమంది మేకప్ కన్సీలర్, ఫౌండేషన్ రాస్తుంటారు. అలాంటివి రాయడం వల్ల ఆ రంధ్రాల్లో ఈ ఫౌండేషన్స్ ఉంటుంది. అది సమస్యని పెద్దగా చేస్తుంది. అలా కాకుండా నేచురల్‌గా రంధ్రాలను తగ్గించేందుకు కొన్ని టిప్స్ వాడాలి. వాటి వల్ల సమస్య తగ్గుతుంది. రంధ్రాలు రావడానికి కారణాలు ఉన్నాయి. వాటిలో కొన్నీ డీహైడ్రేషన్, కెమికల్స్ ఎక్కువగా వాడడం, హార్మోన్స్ ఇన్‌బ్యాలెన్స్, ఒత్తిడి ఆందోళన, పోషకాహార లోపాలు ఇలా చాలా కారణాలు ఉన్నాయి. వీటన్నింటికి ఖరీదైన ట్రీట్‌మెంట్ బదులు కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో చూడండి.

వాడే విధానం.. ముందుగా చెప్పిన పదార్థాలన్నీ ఓ గిన్నెలో వేసి బాగా కలిపి ముఖానికి అప్లై చేసి గుండ్రంగా మసాజ్ చేయాలి. 10 నుంచి 15 నిమిషాల పాటు ఇలా చేయాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. ఇలా చేయడం వల్ల చర్మ రంధ్రాల్లో ఉన్న మురికి, మృతకణాలు బయటకొస్తాయి. ఇలా వారానికి రెండు, మూడు సార్లు చేస్తే రంధ్రాలు తగ్గుతాయి.




దోసకాయ రసం 4 చెంచాలు, రోజ్ వాటర్ 2 స్పూన్లు. ముందుగా రోజ్ వాటర్, దోసకాయ రసం రెండింటినీ గిన్నెలో బాగా మిక్స్ చేసి ముఖంపై అప్లై చేయండి. 15 నిమిషాల తర్వాత నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే ముఖంపై ముడతలు తగ్గి రంధ్రాలని కూడా తగ్గిస్తాయి. యవ్వనంగా ఉంటారు. శనగపిండి 1 చెంచా, పసుపు పావు చెంచా, పెరుగు 2 చెంచాలు, ఆలివ్ ఆయిల్ 1 చెంచా, వాడే విధానం..

ముందుగా శనగపిండి, పసుపు, ఆలివ్ ఆయిల్ పెరుగుతో కలిపి ఓ గిన్నెలో మెత్తగా పేస్టులా చేయాలి. మీ ముఖాన్ని చక్కగా క్లీన్ చేసి 20 నిమిషాల పాటు అలానే ఉండి ఆ తర్వాత ముఖాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. తర్వాత చల్లని నీటితో క్లీన్ చేయాలి. శనగపిండి చర్మ రంధ్రాల్లో మలినాలని తొలగిస్తుంది. పసుపులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లని దూరం చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని మృదువుగా, రంధ్రాలను తగ్గిస్తుంది. ముందుగా పెరుగులో శనగపిండి కలిపి 15 నిమిషాల పాటు అలానే ఉంచండి. తర్వాత నెమ్మదిగా నీరు చల్లి వేళ్ళతో మృదువుగా మసాజ్ చేసి క్లీన్ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు మాత్రమే చేయాలి.

# పేలను తరిమి కొట్టేయండి

స్కూల్, కాలేజీ పిల్లలు ఎదుర్కొనే పెద్ద సమస్య పేలు. ఎక్కడ్నుంచి వస్తాయోగానీ పిల్లల తలల్లోకి కుప్పలుగా పేలు చేరతాయి. పేలు కారణంగా విపరీతమైన దురద ఇబ్బందిపెడుతుంది. దీంతో హెయిర్ ఫాల్ సమస్య కూడా ఎక్కువవుతుంది. పేలను వెతికి తీయడం అమ్మలకు పెద్ద సమస్యే. ఇవి ఒక పట్టాన వదలవు. పేల దువ్వెనతో దువ్వినప్పుడు కాస్త తగ్గుతాయి కానీ, వాటి గుడ్లు మళ్లీ కొన్ని రోజులకే పేలుగా మారతాయి. పేల సమస్యను నివారించడానికి మార్కెట్‌లో షాంపూలు, ఆయిల్స్ ఉన్నా.. వాటి కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. పేల సమస్యను చెక్ పెట్టడానికి సులభమైన ఇంటి చిట్కాలు సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

ఈ నూనెతో చెక్ పెట్టండి..

పావు లీటరు కొబ్బరి నూనె, కప్పు వేప గింజలు తీసుకోవాలి. కొబ్బరినూనెను సన్నని సెగపై 20 నిమిషాలు వేడి చేయాలి. ఆ తర్వాత పొయ్యి మీద నుంచి దించి.. నూనె వేడిగా ఉన్నప్పుడే వేప గింజలు వేసి వారం రోజుల పాటు కదపకుండా అలాగే ఉంచాలి. ఆ తర్వాత దాన్ని తలకు అప్లై చేసుకొని గంట తర్వాత తలస్నానం చేయాలి. వారానికోసారి ఇలా చేస్తుండాలి. ఇలా చేస్తే.. నాలుగు నుంచి ఐదు వారాల్లోనే తలలో పేలు తగ్గుతాయి. ఈ నూనెను ఒకసారి తయారుచేసుకుంటే ఆరు నెలల వరకు ఉపయోగించుకోవచ్చు. వేప గింజలను నూనెలో అలాగే ఉంచాలే తప్ప వడకట్టకూడదు. యాపిల్ సైడర్ వెనిగర్ పేల సమస్యకు ఎఫెక్టివ్ చెక్ పెడుతుంది. అరకప్పు యాపిల్ సిడార్ వెనిగర్‌లో రెండు కప్పుల నీళ్లు కలిపి జుట్టుకు పట్టించండి. పదినిమిషాల తర్వాత దువ్వండి. ఇలా చేస్తే.. పేలు బయటకు వచ్చేస్తాయి. ఇలా వారానికి రెండు మూడుసార్లు చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.





పేలను తరిమికొట్టడానికి వెల్లుల్లి అద్భుతంగా పని చేస్తుంది. ముందుగా కొన్ని వెల్లుల్లి రెబ్బలను మెత్తగా నూరి, దానికి కాస్త నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మునివేళ్లతో సున్నితంగా మర్ధన చేయాలి. దీన్ని అరగంట సేపు ఉంచి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఆ తర్వాత చిక్కుదువ్వెనతో దువ్వాలి. అప్పుడు పేలు మొత్తం రాలిపోతాయి. వేపాకు మెత్తగా నూరి.. అందులోకి రెండుచుక్కలు ఆలివ్ ఆయిల్ కలిపి.. జుట్టు కుదుళ్లకు పట్టించాలి. గంట తర్వాత స్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. పేలు మాయం అవుతాయి. బాదం, కొబ్బరి నూనెను డబుల్ బాయిలర్ మెథడ్ లో వేడి చేయండి. గోరువెచ్చని నీళ్లతో.. తలకు పట్టించి పొద్దున్నే తలస్నానం చేసి, దువ్వెనతో దువ్వాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తుండడం వల్ల తలలో పేలు చేరకుండా ఉండడమే కాకుండా, జుట్టుకు మెరుపు వస్తుంది. జుట్టు కుదుళ్లు బలంగా ఉంటాయి. ఆలివ్‌నూనె.. ఇది జుట్టుకి పోషణ అందించడమే కాదు, పేల సమస్యకీ పరిష్కారం చూపిస్తుంది. ఆలివ్ నూనెని తలకు బాగా పట్టించి... కాసేపయ్యాక దువ్వి చూడండి.  ఇలా వారానికి మూడు సార్లుచేస్తే.. పేలు మాయం అవుతాయి.

# కాళ్ల పగుళ్లు ఎందుకొస్తాయో తెలుసా..?

కాళ్ల పగుళ్లను దాచుకుంటున్నారా.. ఇది మీ సమస్యకు పరిష్కారం అనుకుంటున్నారా.. ఒకవేళ మీ సమాధానం అవును అంటే.. మీ తప్పు చేస్తున్నట్లే. పగిలిన పాదాలను ఎదుటివారికి కనపడకుండా దాచుకోవడం కంటే.. ఆ సమస్యకు పరిష్కారం కనుక్కోవడం చాలా ముఖ్యం. కొందరిలో కాళ్లమీద పగుళ్లు చాలా లోతుగా ఏర్పడి నొప్పిని కలిగిస్తుంటాయి. మరీ ముఖ్యంగా మడమల మీద ఈ పగుళ్లు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. అసలు కాళ్ల పగుళ్లు ఏర్పడటానికి కారణాలు ఏమిటి, వీటిని ఎలా నివారించాలో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

చర్మం పొడిబారితే.. చర్మం పొడిబారితే..

పొడి చర్మం కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పాదాల చర్మం పొడిగా ఉంటే.. స్థితిస్థాపకత, వశ్యతను కోల్పోతుంది, చివరికి మడమల పగుళ్లకు దారితీస్తుంది.

తరచుగా ఓపెన్ బ్యాక్, హై హీల్స్ ధరించే మహిళలకు పాదాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. పాదాలపై స్ట్రెస్ పెరిగితే.. కాళ్ల పగుళ్లు వచ్చే అవకాశం ఉంది. పాదల పగుళ్లను నివారించానికి, సౌకర్యంగా ఉండే చెప్పులు వేసుకోవడం మేలు.

వయసు పెరిగే కొద్దీ చర్మం తేమతోపాటు స్థితిస్థాపకతను కోల్పోతుంది. దీని వల్ల మీ ముఖం, మెడ మాత్రమే కాదు.. మీ మడమలు కూడా ఎఫెక్ట్ అవుతాయి. దీని కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పాడతాయి.?

తేమ లేకపోతే.. మీ పాదాలను మాయిశ్చరైజ్ చేయకపోతే.. పొడిగా మారతాయి, పగుళ్లు ఏర్పడతాయి. ముఖ్యంగా స్నానం చేసిన తర్వత.

మీరు ఎక్కువసేపు నిలబడినా, నడిచినా పాదాలపై ఒత్తిడి పెరుగుతుంది. దీని కారణంగా కాళ్ల పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది.



కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగానూ కాళ్ల పగుళ్లు వచ్చే అవకాశం ఉంది. దయా బెటిస్, థైరాయిడ్ సమస్యలు, సోరియాసిస్ వంటి సమస్యలు ఉన్న వ్యక్తులకు పాదాల పగుళ్లు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంది. మీ పాదాలను శుభ్రంగా ఉంచుకోండి. పాదాల పగుళ్లను నివారించడానికి.. మీ కాళ్లను గోరువెచ్చటి నీటిలో కాస్తంత ఉప్పు వేసి కాళ్లను కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి, శుభ్రంగా కడుక్కోవాలి. అనంతరం పొడిక్లాత్‌తో తడి లేకుండా తుడవాలి. రాత్రి పడుకునేముందు పాదాల పగుళ్లకు వెన్న లేదా వ్యాజిలిన్ రాస్తే మృదువుగా అవుతాయి. రాత్రి పడుకునేముందు పాదాల పగుళ్ల పక్కబట్టలకు అంటకుండా సాక్స్ లేదా పాత దుప్పటి వేసుకోవచ్చు. తేనె మంచి యాంటీసెప్టిక్. తేనెలో నిమ్మరసం కలిపి పాదాలకు రాయడం వల్ల మంచి రిజల్ట్స్ ఉంటాయి. రాత్రి కొబ్బరినూనెను రాసి ఉదయం రుద్ది కడగాలి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీమైక్రోబియల్ గుణాలు పగుళ్లను తగ్గిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధిం చిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



ఉత్తేజిత దినపత్రిక



# భారత్.. అలాంటి వారికి ధర్మశాల కాదు

## అమిత్ షా హెచ్చరిక



దిల్లీ: ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు- 2025కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు.

"విద్యా, వైద్యం, పర్యాటకం, వ్యాపారం చేయాలనుకునే విదేశీయులకు భారత్ రావాలనుకుంటే కేంద్ర ప్రభుత్వం ఆహ్వానిస్తుంది. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలి" అని అమిత్ షా హెచ్చరించారు.

ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు.

**దీదీ ప్రభుత్వం వారికి సహరిస్తోంది..**

"సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటు కాబోతుంది" అని ధీమా వ్యక్తం చేశారు.

---

## 'వసుధైక కుటుంబం' అంటాం.. సొంతవారితోనే కలిసి ఉండలేకపోతున్నాం

### సుప్రీం కోర్టు

కుటుంబ వ్యవస్థ విషయంలో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారతీయులు 'వసుధైక కుటుంబం' అనే సూత్రాన్ని విశ్వసిస్తారని, కానీ.. సొంతవారితోనే కలిసి ఉండలేకపోతున్నారని పేర్కొంది. కుటుంబం అనే భావన దెబ్బతింటోందని, ఇది కాస్త 'ఒక వ్యక్తి- ఒక కుటుంబం' అనే వ్యవస్థకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. తన పెద్ద కుమారుడిని ఇంటి నుంచి బయటకు పంపించాలని కోరుతూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవీ దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. తల్లిదండ్రులకు నెలకు రూ.8వేలు చెల్లించాలంటూ ఆదేశించింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడికి, తల్లిదండ్రులకు మధ్య ఆస్తి వివాదం చెలరేగింది. ఇది కొనసాగుతుండగానే.. కల్లూ మాల్ మృతి చెందారు. ఈ క్రమంలోనే తన పెద్ద కుమారుడిని ఇంటి నుంచి బయటకు పంపించాలని తల్లి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం దీన్ని విచారించింది. కుమారుడు తన తల్లిదండ్రులను, ముఖ్యంగా తల్లిని అవమానించాడని, ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పేందుకు ఎటువంటి ఫిర్యాదులు, ఆధారాల్లేవని తెలిపింది. ఆస్తికి తండ్రే యజమాని అని చెప్పలేమని, కుమారుడికీ అందులో వాటా ఉంటుందని పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ క్రమంలోనే కుటుంబ వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది.

"మనమంతా 'వసుధైక కుటుంబం' అనే భావనను విశ్వసిస్తాం. అయితే, నేడు కుటుంబ ఐక్యతనే కాపాడుకోలేకపోతున్నాం. అలాంటిది.. 'ప్రపంచమంతా ఒకే కుటుంబం (వసుధైవ కుటుంబకం)' గురించి ఇంకేం మాట్లాడగలం? 'కుటుంబం' అనే భావనే తుడిచిపెట్టుకుపోతోంది. 'వన్ పర్సన్, వన్ ఫ్యామిలీ' (ఒక వ్యక్తి.. ఒకే కుటుంబం) అనే వ్యవస్థకు చేరువలో ఉన్నాం" అని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది.

## పాక్ జైలులో భారత మత్స్యకారుడు ఆత్మహత్య..!

కరాచీ: పాకిస్థాన్ కారాగారంలో మగ్గిపోతున్న భారత్‌కు చెందిన ఓ మత్స్యకారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాత్‌రూమ్‌లో ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. ఆ జైలు సూపరింటెండెంట్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

భారత్- పాకిస్థాన్ జల సరిహద్దులపై సరిగా అవగాహన లేకుండా చేపల వేటకు వెళ్లి అక్కడి అధికారులకు చిక్కినవారు ఎంతోమంది ఉన్నారు. అదేవిధంగా భారత్‌కు చెందిన మత్స్యకారుడు గౌరవ్‌రామ్ ఆనంద్‌ను (52) 2022లో అదుపులోకి తీసుకున్నారు. అతడిని అరెస్టు చేసి కరాచీ జైల్లో ఉంచారు. నాటినుంచి అతడు అక్కడి కారాగారంలోనే మగ్గిపోతున్నాడు. అయితే.. మంగళవారం రాత్రి బాత్‌రూమ్‌లోకి వెళ్లిన మత్స్యకారుడు తాడుతో బలవన్మ రణానికి పాల్పడ్డాడు. అతడు ఎంతసేపటికీ బయటకి రాకపోవడంతో అనుమానించిన జైలు అధికారి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసేంతవరకు మృతదేహాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచనున్నట్లు పాక్ అధికారులు తెలిపారు. కాగా.. గత నెలలో తమ కారాగారంలో ఉన్న 22 మంది మత్స్యకారులను పాక్ ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే.

---

# అధునాతన నిఘా డ్రోన్‌ల వ్యవస్థను పరిశీలించిన కిమ్



సియోల్: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ యుద్ధ డ్రోన్ల తయారీపై ప్రత్యేక దృష్టిసారించారు. తాజాగా ఆయన అత్యాధునిక నిఘా, దాడి డ్రోన్‌ల పరీక్షను పర్యవేక్షించారు. బోయింగ్ ఈ-7 వెడ్జ్ టెయిల్ యుద్ధ విమానాన్ని పోలి ఉన్న విమానాలు, శత్రువుల వాహనాల్లోకి చొరబడి దాడి చేయగల ఆత్మాహుతి డ్రోన్‌లను ఆయన పరిశీలిస్తున్న ఫొటోలను ఉత్తర కొరియా వార్తాసంస్థ గురువారం విడుదల చేసింది. భూమిపై, సముద్రంలో వ్యూహాత్మక లక్ష్యాలను, శత్రు కార్యకలాపాలను గుర్తించే సామర్థ్యం కలిగిన అత్యాధునిక నిఘా డ్రోన్‌ల పరీక్షను కిమ్ పర్యవేక్షించినట్లు మీడియా వెల్లడించింది. "ఆయుధాల ఆధునికీకరణలో మానవరహిత అస్త్రాలు, కృత్రిమ మేధస్సు సాంకేతికతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. వీటి ఉత్పత్తులను మరింత పెంచాలి" అని ఈ సందర్భంగా అధికారులను కిమ్ ఆదేశించినట్లు పేర్కొంది.

---

# ఎన్నికల్లో ఓటమితో నిరుత్సాహపడే వ్యక్తిని కాదు: శరద్ పవార్



ఒక ఎన్నికలో ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడే వ్యక్తిని కాదని ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ తెలిపారు. భవిష్యత్తు ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దిల్లీలో నిర్వహించిన జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి పవార్ ప్రసంగిస్తూ.. పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికలు జరగనున్న బిహార్, కేరళ వంటి రాష్ట్రాలపై దృష్టి సారించాలని చెప్పారు.

గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన (యూబీటీ), కాంగ్రెస్‌లతో కలిసి బరిలోకి దిగిన ఎన్సీపీ (ఎస్పీ).. తాను పోటీ చేసిన 86 సీట్లలో కేవలం 10 సీట్లకే పరిమితమైన విషయం తెలిసిందే. ఈ ఫలితాల అనంతరం పార్టీ ఎక్స్‌టెండెడ్ వర్కింగ్ కమిటీ తొలి సమావేశం ఇది. నూతనోత్సాహంతో పని చేయాలని, భవిష్యత్తు సవాళ్లకు పార్టీని సిద్ధం చేయాలని పవార్ సూచించారు. ప్రధాని మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ, ముఖ్యంగా వ్యవసాయ రంగం పరిస్థితి దుర్భరంగా మారిందని విమర్శించారు.

శాసనసభలో ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని సమావేశంలో మాట్లాడిన పలువురు నేతలు ఆరోపించారు. రాష్ట్రంలో విద్వేషపూరిత ప్రసంగాలు పెరుగుతుండటం, నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఎదురయ్యే సవాళ్లపై ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రను మత రాజకీయాలకు ప్రయోగశాలగా భాజపా మారుస్తోందని, ఇది ఆందోళనకర విషయమని పార్టీ సీనియర్ నేత జితేంద్ర అవ్హాడ్ ఆరోపించారు.

---

# పోలీసులు మా సహనాన్ని పరీక్షించొద్దు.. కామ్రాను అరెస్టు చేయండి: మహారాష్ట్ర మంత్రి



మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందేపై స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కామ్రాను వెంటనే అరెస్టు చేయాలని, శివసేన శ్రేణుల సహనాన్ని పరీక్షించొద్దని పోలీసులను ఉద్దేశించి పార్టీ నేత, మంత్రి శంభురాజ్ దేశాయ్ వ్యాఖ్యానించారు.

"శిందే మమ్మల్ని సంయమనం పాటించమని కోరారు. అందుకే మౌనంగా ఉన్నాం. కామ్రా ఎక్కడ దాక్కున్నా ఎలా బయటకు తీసుకురావాలో శివసేన కార్యకర్తలుగా మాకు తెలుసు. కానీ.. మంత్రులుగా మాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. పోలీసులకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాం. మా సహనాన్ని పరీక్షించొద్దు. ఎక్కడ ఉన్నా అతడిని పట్టుకోండి. 'ప్రసాదం' పెట్టండి" అని మీడియా ముందు మంత్రి దేశాయ్ మాట్లాడారు.

ఇటీవల ముంబయిలో కునాల్ కామ్రా హాస్య వినోద కార్యక్రమం నిర్వహించారు. ఇందులో శిందేను "గద్దార్" (ద్రోహి)గా పేర్కొంటూ ఓ పేరడీ పాటను ఆలపించడం ఈ వివాదానికి కారణమైంది. ఉప ముఖ్యమంత్రిపై అవమానకర వ్యాఖ్యలు చేశారన్న కారణం చూపుతూ పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమ వేదికపై శివసేన కార్యకర్తలు దాడి చేశారు.

ఈ పరిణామాలపై శిందే ఇప్పటికే స్పందించారు. "ఇలాంటి పనులు చేయడానికి ఆయన (కునాల్) ఎవరి నుంచో సుపారీ తీసుకున్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ముఖ్యం. కానీ వేరే వారి తరపున ఇతరుల గురించి తప్పుగా మాట్లాడటం సరికాదు. నా గురించి మర్చిపోండి.. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి, హోం మంత్రి గురించి ఏం మాట్లాడారో చూడండి. అలాగే నేను విధ్వంసాన్ని సమర్థించను" అని శిందే అన్నారు.

---

## రూ.10లక్షల కోట్లతో.. 25వేల కి.మీ రోడ్లు నాలుగు లైన్లుగా..: గడ్కరీ



దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు.

"రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం" అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.

మరోవైపు దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## వయనాడ్ విలయం.. కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందలేదు

### సీఎం విజయన్



వయనాడ్: గతేడాది కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడి భారీగా ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లిన ఘటన పెను విషాదం నింపిన విషయం తెలిసిందే. దీంతో అక్కడి బాధిత కుటుంబాల పునరావాసం కోసం నిర్మించనున్న మోడల్ టౌన్‌షిప్‌నకు కేరళ సీఎం పినరయి విజయన్‌గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయనాడ్ కొండచరియలు విరిగి పడిన ఘటనలో బాధితులకు పునరావాసం కోసం కేంద్రం నుంచి ఇప్పటివరకు ఆర్థిక సాయం అందలేదని వెల్లడించారు. పునరావాస పనులకు కేవలం రుణం మాత్రం అందిందని.. అదీ తగినంతగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా విజయన్ ప్రస్తావించారు. కేంద్రంతో తమకు ఉన్న గత అనుభవాల నుంచి ఇంకేమీ ఆశించలేమన్నారు.

## 'డీప్‌ఫేక్'ను తేలిగ్గా తీసుకోవద్దు

### లోక్‌సభలో హేమామాలిని



దిల్లీ: సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని 'డిప్‌ఫేక్ ' సాంకేతికత దుర్వినియోగంపై సినీ నటి, భాజపా ఎంపీ హేమమాలిని లోక్‌సభలో మాట్లాడారు. ఈ అంశాన్ని అంత తేలికగా తీసుకోరాదని.. ఇది సెలబ్రిటీల ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా వారి మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభలోని జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తిన హేమమాలిని.. కృత్రిమ మేధ, డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రపంచాన్ని కమ్ముకుంటున్నాయన్నారు. ఈ టెక్నాలజీతో అనుకూలతలు చాలా వరకు ఉన్నప్పటికీ.. సినీ పరిశ్రమకు చెందిన సెలబ్రిటీలను సైతం లక్ష్యంగా చేసుకొని దుర్వినియోగం చేయడంపై హేమమాలిని ఆందోళన వ్యక్తం చేశారు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై దారుణమైన కామెంట్లు చేయడం, తమకు నచ్చినట్లుగా మాట్లాడుతూ వాస్తవాలను వక్రీకరించేందుకు సామాజిక మాధ్యమాలను దుర్వినియోగపరుస్తుండటాన్ని ఆమె లోక్‌సభ దృష్టికి తీసుకొచ్చారు.

## సీఏ ఫైనల్ పరీక్షలూ ఏడాదికి మూడుసార్లు

దిల్లీ: చార్టెర్డ్ అకౌంటెంట్(సీఏ) పరీక్షలకు సంబంధించి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. 2025 నుంచి సీఏ ఫైనల్ పరీక్షల్ని సైతం ఏడాదికి మూడుసార్లు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం CA Final exams ఏడాదికి రెండుసార్లు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. గతేడాది మార్చిలో సీఏ ఇంటర్, ఫౌండేషన్ కోర్సు పరీక్షలను ఏడాదికి మూడుసార్లు నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఐసీఏఐ.. తాజాగా సీఐ ఫైనల్ పరీక్షలను సైతం అదే తరహాలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులకనుగుణంగా విద్యార్థులకు గొప్ప అవకాశాలను అందించేందుకు సీఏ ఫైనల్ పరీక్షల్ని సైతం ఏడాదిలో మూడుసార్లు నిర్వహించేలా చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ICAI ఓ ప్రకటనలో తెలిపింది. తాజా నిర్ణయంతో సీఏ ఫైనల్, ఇంటర్, ఫౌండేషన్ పరీక్షలు ఏడాదిలో మూడుసార్లు జరుగుతాయని పేర్కొంది. ఈ పరీక్షలు జనవరి, మే, సెప్టెంబర్ నెలల్లో జరుగుతాయని స్పష్టం చేసింది. దీంతో విద్యార్థులు పరీక్ష రాసేందుకు ఎక్కువ అవకాశాలు లభిస్తాయని పేర్కొంది.

# ఏఐ దూసుకొచ్చినా.. ఆ మూడు ఉద్యోగాలు సేఫ్

## మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్

కృత్రిమ మేధ(ఏఐ) కారణంగా ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం అవుతుండగా.. వాటి వల్ల కొత్తగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రముఖ సంస్థల అధినేతలు చెప్తున్నారు. ఇదే అంశంపై తాజాగా మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందించారు. ఏఐతో రానున్న రోజుల్లో ఎన్నో ఉద్యోగాలు నిరుపయోగంగా మారతాయని అన్నారు. మిగతా వాటితో పోల్చుకుంటే.. మూడు వృత్తులకు మాత్రం ఈ ఆటోమేషన్ ముప్పు కాస్త తక్కువని అంచనావేశారు. కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలు దీనిని తట్టుకొని నిలబడతాయని చెప్పారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత, పరిస్థితులకు తగ్గట్టుగా సామర్థ్యాన్ని మెరుగుపర్చుకునే లక్షణాన్ని ఏఐ ఇంకా సొంతం చేసుకోలేకపోవడమే ఇందుకు కారణమని చెప్పారు.

ఏఐతో కోడింగ్ ఉద్యోగాలు పోవచ్చనే ఆందోళన ఉంది. కోడ్‌ను రూపొందించడంలో, కొన్ని ప్రోగ్రామింగ్ టాస్క్‌లకు మనుషుల అవసరం లేకుండా ఏఐతో పనికానియొచ్చు. కానీ కచ్చితత్వం, లాజిక్, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాల్లో మాత్రం మనుషుల కంటే వెనకబడే ఉంది. క్లిష్టమైన సాఫ్ట్‌వేర్ రూపకల్పనకు ఈ లక్షణాలన్నీ కావాలి మరి. డీబగ్గింగ్, ఏఐను



మెరుగుపర్చడంలో ప్రోగ్రామర్స్ కీలకమని బిల్‌గేట్స్ అభిప్రాయపడుతున్నారు. చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్స్ కోడ్ రాయడంలో ఉపయోగపడతాయి. అనుకోకుండా వచ్చే సవాళ్లను పరిష్కరించాలంటే ప్రోగ్రామర్స్ అవసరం ఉంటుందని చెప్పారు.

అలాగే ఎనర్జీ రంగ నిపుణులను ప్రస్తుతానికి ఏఐ ఢీకొట్టలేదని గేట్స్ అంటున్నారు. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం, స్థిరమైన పరిష్కారాలను అమలు చేయడం, విద్యుత్ అంతరాయాలు, వనరుల కొరత వంటి సంక్షోభాలను పరిష్కరించడానికి మానవ నైపుణ్యం చాలా ముఖ్యమైనదని స్పష్టం చేస్తున్నారు. ఏఐలా కాకుండా.. ఆ రంగ నిపుణులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలరని చెప్పారు. వారు నైతికతను, పర్యావరణ అంశాలను పరిగణనలోకి తీసుకుంటారన్నారు. అలాగే జీవశాస్త్రరంగం విషయానికొస్తే.. పెద్దమొత్తంలో ఉన్న డేటాను విశ్లేషించడానికి, వ్యాధి నిర్ధరణకు ఏఐ ఉపయోగపడుతుంది. కానీ వైద్య పరిశోధనలు, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన జీవశాస్త్రవేత్తలకు అత్యంత కీలకమని, ఆ లక్షణాలు కొత్త సాంకేతికతకు మనుషులకున్న స్థాయిలో లేదని ఒక షోలో మాట్లాడుతూ తెలిపారు.

ఇదిలాఉంటే.. గతంలో ప్రధాని మోదీ ఏఐ ఆందోళన గురించి మాట్లాడుతూ.. "ఈ సాంకేతికత వల్ల మనం చేసే అన్ని పనుల్లో మార్పులు వస్తాయి. దానితో ఉద్యోగాలు పోతాయనే వదంతులు ప్రచారంలో ఉన్నాయి. చరిత్ర చూస్తే.. పని ఎప్పుడూ ఉంటుంది. అయితే పనిచేసే పద్ధతిలో మార్పులు వస్తుంటాయి. కొత్తరకం ఉద్యోగాల సృష్టి జరుగుతోంది. వాటిని అందిపుచ్చుకోవడం కోసం స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ అవసరం. ఉద్యోగాల్లో నైపుణ్యం పెంచుకునే వారికే ఉన్నతావకాశాలుంటాయి" అని వెల్లడించారు.

## తొలి 6 నెలల్లో రూ.8 లక్షల కోట్లు కేంద్రం అప్పు



దిల్లీ: ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.8 లక్షల కోట్లు రుణాల ద్వారా సమకూర్చుకోవాలని కేంద్రం నిర్ణయించింది. రెవెన్యూ లోటును భర్తీ చేసుకోవడానికి సెక్యూరిటీల జారీ ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ.14.82 లక్షల కోట్లు బహిరంగ మార్కెట్ నుంచి అప్పులు తీసుకోవాలని బడ్జెట్‌లో నిర్ణయించగా.. అందులో తొలి అర్ధ భాగానికి గానూ రూ.8 లక్షల కోట్లు అప్పు చేయాలని కేంద్రం భావిస్తోంది.

డేటెడ్ సెక్యూరిటీలతో పాటు రూ.10 వేల కోట్ల విలువైన సావరిన్ గ్రీన్ బాండ్లు జారీ చేయనున్నట్లు ఆర్థికమంత్రిత్వ శాఖ తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వసూళ్లు రూ.34.96 లక్షల కోట్లు, నికర పన్ను ఆదాయం రూ.28.37 లక్షల కోట్లు ఉంటుందని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి వెల్లడించారు. మొత్తం వ్యయం రూ.50.65 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వం రూ.11.54 లక్షల కోట్ల వరకూ మార్కెట్లో అప్పులు చేయాల్సి వస్తుంది. దీనికి చిన్న పొదుపు మొత్తాలు, ఇతర మార్గాల ద్వారా కలిపి మొత్తం రూ.14.82 లక్షల కోట్ల మేరకు అప్పులు చేయనున్నట్లు కేంద్రం వెల్లడించింది.




## ఏటీఎం విత్‌డ్రాలతో ఎస్‌బీఐకి ఏడాదిలో రూ.331 కోట్లు

ఏటీఎంలలో నగదు విత్‌డ్రాల ద్వారా ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%వాదీ×%) పెద్ద మొత్తంలో ఆర్జించింది. ఒక్క 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే రూ.331 కోట్లు సంపాదించింది. అదే సమయంలో ఇతర ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.925 కోట్ల నష్టాన్ని చవిచూడడం గమనార్హం. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ లోక్‌సభలో సమాధానం ఇచ్చింది.

ఇక గడిచిన ఐదేళ్లలో (2019-20 నుంచి 2023-24 వరకు) ఎస్‌బీఐ మొత్తం రూ.2043 కోట్లు ఆర్జించగా.. మిగిలిన తొమ్మిది ప్రభుత్వరంగ బ్యాంకులు ఉమ్మడిగా రూ.3738.78 కోట్ల నష్టాన్ని చవిచూశాయి. మొత్తంగా చూసినప్పుడు కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకులు స్వల్ప మొత్తంలో లాభాన్ని పొందాయి. గడిచిన ఐదేళ్లూ ఎస్‌బీఐ లాభాలు పొందడం గమనార్హం.

ఏటీఎంల ద్వారా నగదు విత్‌డ్రా అయ్యే మొత్తంలో ఒక్క ఎస్‌బీఐ వాటానే 31 శాతంగా ఉంటోంది. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం ఏటీఎంలలో 30 శాతం వాటాతో 65 వేలకుపైగా ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. ఇలా ఎస్‌బీఐ ఏటీఎం విత్‌డ్రాలపై కస్టమర్ల నుంచి కొంతమొత్తం ఛార్జీలను వసూలు చేస్తుంటుంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజు రూపంలో ఇతర బ్యాంకుల నుంచి ఇంకొంత మొత్తం అందుతుంది. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం.. మెట్రో నగరాల్లో మూడు, ఇతర నగరాల్లో ఐదు లావాదేవీలను ఉచితంగా బ్యాంకులు అనుమతించాలి. ఉచిత పరిమితి దాటితే బ్యాంకులు ఫీజు వసూలు చేస్తాయి.

## దేశంలో మరో 1,700 కొత్త విమానాలకు ఆర్డర్లు

### దేశీయంగా లీజింగ్ పెరుగుతోంది



దిల్లీ: దేశంలో విమానయాన రంగంలో పోటీ పెంచి, ఛార్జీలు ప్రయాణికులకు అందుబాటు ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇందువల్లే 2014లో 320 మేర ఉన్న విమానాల సంఖ్య ఇప్పుడు 840కి చేరిందన్నారు. 1,700 కొత్త విమానాల ఆర్డర్‌లు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి లోక్‌సభలో తెలిపారు. 'దేశంలో ఏటా ప్రయాణికుల వృద్ధి 10% నమోదవుతోంది. అందుకే కంపెనీలకు కావాల్సిన అనుమతులు వేగంగా ఇచ్చి, విమానాలు నడిపేందుకు చేయూతనిస్తున్నాం. పన్ను ప్రయోజనాల దృష్ట్యా ఇప్పటివరకు విమానాల లీజింగ్ వ్యవహారాలు ఐర్లండ్, సింగపూర్, దుబాయ్ కేంద్రంగా నడిచేది. దేశీయంగా లీజింగ్ ఇండస్ట్రీని ప్రోత్సహించాలన్న ప్రధాని మోదీ నిర్ణయానికి అనుగుణంగా గుజరాత్ గిఫ్ట్‌సిటీలో ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 200కి పైగా విమానాలను లీజ్‌కు ఇప్పించాం. లీజింగ్ వ్యయాన్ని 8-10% తగ్గించేందుకు చట్టం తేబోతున్నాం. వ్యయాలు తగ్గితే, టికెట్ల ధరలు అదుపులో ఉంటాయ'ని మంత్రి తెలిపారు. ఉడాన్ పథకం ప్రారంభమయ్యాక, 9, 18, 40 సీట్ల చిన్న విమానాలు కూడా ఇప్పుడు రంగంలోకి వస్తున్నాయి. రెండు మూడు విమానాలున్న చిన్న విమానయాన సంస్థలూ రంగంలోకి దిగుతున్నాయి. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 159కి చేరింది.

ఛార్జీలు అదుపులో: ఇదివరకు విమానయాన సంస్థలు ఏక్షణమైనా ధరలు పెంచేవి. ఇప్పుడు ప్రతి సంస్థా, ప్రతినెలా మొదటితేదీన ఆ నెలకు ఛార్జీల ఛార్ట్‌ని డీజీసీఏకి అందించాలన్న నిబంధన విధించాం. అందులో మార్పులు చేయడానికి వీల్లేదు. విమాన ఖర్చుల్లో 45% ఇంధనానిదే. విమాన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్న ఎంపీలు, తమ రాష్ట్రాల్లో విమాన ఇంధనంపై తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి" అని రామ్మోహన్‌నాయుడు కోరారు.

# లాభాలు వాహన చోదకులకే

## ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా ప్రభుత్వ 'సహకార్ ట్యాక్సీ'

దిల్లీ: ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా 'సహకార్ ట్యాక్సీ' సేవలను త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించనుంది. ఈ కొత్త సేవలను అందించడం కోసం ద్విచక్రవాహనాలు, రిక్షాలు, కార్లు నమోదు చేసుకోవచ్చు. 'ఉబర్, ఓలా లాంటి ప్రైవేట్ కంపెనీలు ఈ తరహా సేవలు అందించినప్పుడు, లాభాలు ఆ సంస్థలకే వెళ్తాయి. అయితే సహకార ట్యాక్సీ సేవల ద్వారా వాహన చోదకులకే నేరుగా లాభాలు వెళ్తాయ'ని పార్లమెంటులో సహకార ట్యాక్సీ ప్రణాళికలను వివరిస్తూ కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో ఓలా, ఉబర్, ర్యాపిడోతో పాటు బ్లూస్మార్ట్ లాంటి కొత్త యాప్‌లు ట్యాక్సీ బుకింగ్ సేవలను అందిస్తున్నాయి. బలమైన వృద్ధి అంచనాలు, ఇంటర్నెట్ విస్తరణ పెరగనుండటం, ప్రజల జీవన విధానాల్లో మార్పులు, ఆదాయాల్లో వృద్ధి లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే మరిన్ని సంస్థలు ఈ సేవల



వ్యాపారంలోకి అడుగుపెట్టేందుకు అవకాశాలు ఉన్నాయి. అయితే వాహనాల సంఖ్య పరిమితంగా ఉండటంతో, గిరాకీ వృద్ధి అవకాశాలను ఈ వ్యాపారంలో ఇప్పటికే ఉన్న కంపెనీలు వినియోగించుకోలేక పోతున్నాయని ఉబర్ ఇండియా, ఆగ్నేయాసియా ప్రెసిడెంట్ ప్రభుజీత్ సింగ్ ఓ ఆంగ్ల వార్తా సంస్థకు తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో ట్యాక్సీ విపణి పరిమాణం 23.40 బిలియన్ డాలర్లు కాగా.. 2030లో 44.18 బిలియన్ డాలర్లకు చేరొచ్చని అంచనా వేస్తున్నారు.




## ఎయిరిండియాలోనూ చౌక ప్రయాణం!

### సీఈఓ క్యాంప్‌బెల్ సంకేతాలు

దిల్లీ: దేశీయంగా చౌక ధరల విమానయాన సంస్థ అనగానే ఇండిగో పేరు వినిపిస్తుంది. విమాన ప్రయాణికుల విపణిలో అగ్రస్థానం కూడా ఇండిగోదే. ప్రయాణికులను మరింతగా ఆకర్షించేందుకు టాటా గ్రూప్ సంస్థ ఎయిరిండియా కూడా తన విమాన టికెట్ ధరలు తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ప్రజలు టికెట్ ధర, ప్రయాణ సమయం, సంస్కృతి, ఆహారం, నాణ్యత ఆధారంగా తమ ప్రయాణానికి అనువైన విమానాలను ఎంచుకుంటుంటారని ఎయిరిండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు. ప్రస్తుతం తమ విమానాల ఆధునీకీకరణ ఆలస్యం అవుతుండటం, విమానాల రాకపోకల్లో జాప్యంపైనా అసహనం వ్యక్తమవుతున్న నేపథ్యంలో టికెట్ ధరలు కొంత తగ్గించడం, ప్రయాణాల్లో ఆలస్యం నివారించడం ద్వారా దేశీయులను ముఖ్యంగా 3.50 కోట్ల మంది ప్రవాస భారతీయులను ఆకర్షించాలన్న ప్రణాళిక ఉందని తెలిపారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి క్లాసిక్ 650

**దేశీయ ద్విచక్ర వాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ శ్రేణిని మరింత విస్తరిస్తూ మరో కొత్త మోటార్ సైకిల్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. చాలా రోజులుగా వాహన ప్రియులు ఎదురుచూస్తున్న క్లాసిక్ 650 ట్విన్‌ను ఎట్టకేలకు గురువారం లాంచ్ చేసింది. దీని ధరను రూ.3.37 లక్షలుగా (ఎక్స్ షోరూమ్) నిర్ణయించింది. ఇందులో బ్లాక్ క్రోమ్ వేరియంట్ ధరను రూ.3.50 లక్షలుగా పేర్కొంది. ఇప్పటికే 650 సీసీ శ్రేణిలో ఇంటర్‌సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650, సూపర్ మెటోర్ 650, షాట్‌గన్ 650, బేర్ 650ని కంపెనీ లాంచ్ చేసింది.**

**రాయల్ ఎన్‌ఫీల్డ్ తన కొత్త క్లాసిక్ 650లోనూ నియో రెట్రోలుక్‌ను ఫాలో అయ్యింది. ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న క్లాసిక్ 350ని ఇది పోలి ఉంటుంది. రౌండ్ హెడ్ ల్యాంప్, టైగర్-ఐ పైలట్ ల్యాంప్స్‌తో టియర్ డ్రాప్ ఆకారంలో ఫ్యూయల్ ట్యాంక్ ఇచ్చారు. వల్లం రెడ్, బ్రంటింగ్‌థార్ప్ బ్లూ, టీల్, బ్లాక్ క్రోమ్ రంగుల్లో లభిస్తుంది. 19 అంగుళాల ఫ్రంట్ వీల్, 18 అంగుళాల రియర్ వీల్ ఇచ్చారు. వైర్ స్పోక్ వీల్స్**



## మార్కెట్ నుంచి రూ.8 లక్షల కోట్ల రుణాలకు ప్రభుత్వ ప్రణాళికలు

దిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి అర్థభాగంలోనే డేటెడ్ సెక్యూరిటీల ద్వారా రూ.8 లక్షల కోట్ల రుణాలు సమీకరిం చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోందని ఆర్థిక శాఖ తెలిపింది. రెవెన్యూ లోటు పూడ్చేందుకు ఈ నిధులను వినియోగించనుంది. 2025-26 బడ్జెట్‌లో మొత్తం రూ.14.82 లక్షల కోట్ల రుణాలు తీసుకోవాలని అంచనా వేశారు. ఇందులో 54 శాతానికి సమానమైన రూ.8 లక్షల కోట్లకు ప్రథమార్ధంలో సెక్యూరిటీల జారీ ద్వారా తీసు కోనున్నారు. సార్వభౌమ గ్రీన్ బాండ్ల ద్వారా రూ.10,000 కోట్ల వరకు సమీకరించనున్నారు. **బిజ్2ఎక్స్‌లో 200 ఉద్యోగాలు:** ఫిన్‌టెక్ సంస్థ బిజ్2ఎక్స్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏఐ, డేటాసైన్స్, ఇంజినీరింగ్, ప్రోడక్ట్ మేనేజ్‌మెంట్, టెక్నాలజీ వంటి రంగాల్లో 200 మందికి పైగా నిపుణులను నియమించుకోవాలని భావిస్తోంది. ప్రస్తుతం 1000 మంది వరకు ఈ కంపెనీలో పనిచేస్తున్నారు. ఇది టర్న్‌కీ గ్లోబల్ ఎస్‌ఏఏఎస్ ప్లాట్‌ఫాం. చిన్న, మధ్య స్థాయి వ్యాపార వినియోగదార్లకు రుణాలిచ్చేందుకు కస్టమైజ్డ్ లెండింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఆర్థిక సంస్థలకు ఇది అందిస్తుంది.



## ఫైనాన్షియల్ స్టాక్స్ దన్ను.. లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. ఆటో దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ పేర్కొనడంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. ఆటో, ఫార్మా, టెలికమ్యూనికేషన్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు రాణించాయి. నిఫ్టీ స్మాల్, మిడ్‌క్యాప్ సూచీల్లోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ నేపథ్యంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ మాతృ సంస్థ అయిన టాటా మోటార్స్ షేర్లు 6 శాతం మేర కుంగాయి. జాగ్వార్ ల్యాండ్ రోవర్‌కు అమెరికా కీలకమైన మార్కెట్ కావడం ఇందుకు కారణం. సెన్సెక్స్ ఉదయం 77,087.39 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,288.50) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,082.51 - 77,747.46 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 317.93 పాయింట్ల లాభంతో 77,606.43 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 105.10 పాయింట్లు లాభపడి 23,591.95 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.79 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఎల్‌అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.61 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ధరకు మళ్లీ పెరిగి ఔన్సు 3087 డాలర్లు వద్ద ట్రేడవుతోంది.

# రీతికకు రజతం



అమ్మాన్ (జోర్డాన్): ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో రీతిక హుడా రజతం గెలుచుకుంది. గురువారం మహిళల 76 కిలోల విభాగం ఫైనల్లో ఆమె 6–7తో మెడిట్ కిజీ (కజకిస్థాన్) చేతిలో పోరాడి ఓడింది. ఈ పోరులో ఆరంభం నుంచి భారత రెజ్లర్ దూకుడుగా ఆడింది. డబుల్ లెగ్ ఎటాక్‌తో 6–2తో నిలిచి తేలిగ్గా గెలిచేలా కనిపించింది. కానీ ఆఖరి పది సెకన్లలో తడబడి స్వర్ణాన్ని కోల్పోయింది. అంతకుముందు సెమీస్‌లో రీతిక 6–0తో సెయోన్ జెంగ్ (కొరియా)ను చిత్తు చేసింది. మాన్సి (68 కేజీ), ముస్కాన్ (59 కేజీ) కాంస్య పతకాలు సాధించారు. కాంస్య పోరులో మాన్సి 12–2తో ఐరినా (కజకిస్థాన్)ను ఓడించింది. మరోవైపు ముస్కాన్ 4–0తో ఆల్టిన్ (మంగోలియా)ను చిత్తు చేసింది. 55 కేజీల్లో నిషకి నిరాశ ఎదురైంది. కాంస్యం కోసం జరిగిన పోరులో ఒట్‌గాన్‌టుయా (మంగోలియా) చేతిలో ఆమె ఓడింది. అంకుష్ (50 కిలోలు) రెపిచేజ్ రౌండ్‌కు వెళ్లినా.. గాయంతో వైదొలిగింది.



## మమ్మల్ని గుర్తించండి

### ఫిఫాకు అఫ్ఘాన్ మహిళల ఫుట్‌బాల్ జట్టు అభ్యర్థన

ఢిల్లీ: అఫ్ఘానిస్థాన్ మహిళల ఫుట్‌బాల్ జట్టును అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) గుర్తించాలని ఆ దేశ క్రీడాకారిణులు కోరుతున్నారు. 2021లో అఫ్ఘాన్ పాలన తాలిబన్ల చేతిలోకి వెళ్లిన తర్వాత వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్ పోటీల నుంచి ఆ దేశ జట్టును తప్పించారు. తమకు మళ్లీ గుర్తింపు ఇవ్వాలని అఫ్ఘాన్ మహిళా జట్టు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటంలో అందరూ తమకు మద్దతుగా నిలవాలని అభ్యర్థిస్తున్నారు. అఫ్ఘాన్ జట్టులోని చాలా మంది ప్లేయర్లు దేశం విడిచి విదేశాల్లో తలదాచుకొంటున్నారు.

# లఖ్‌నవూ ‘సూపర్’ విజయం

**ఐపీఎల్‌లోనే భీకర బ్యాటింగ్ లైనప్.. పైగా గతేడాది ఇదే లఖ్‌నవూ జట్టుపై 9.4 ఓవర్లలో 167 రన్స్ బాదిన సన్‌రైజర్స్ వామ్మో అనిపించింది. దీంతో ఇప్పుడు 300 స్కోరు ఖాయమేనా? అనే విశ్లేషణలు కూడా వినిపించాయి. కానీ ఈసారి ఉప్పల్‌లో సీన్ మారింది. టాస్ గెలిచిన పంత్ ప్రత్యర్థిని బ్యాటింగ్‌కు ఆహ్వానించడమే కాదు.. వారెంత కొట్టినా తాము ఛేదించగలమంటూ సవాల్ విసిరాడు. పేసర్ శార్దూల్ (4/34) ఆరంభంలోనే ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటర్లకు ముకుతాడు వేయగా, వీర బాదుడు మీకే కాదు.. మాకూ వచ్చంటూ నికోలస్ పూరన్ 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో ఓటమిని కళ్లముందుంచాడు. ఓపెనర్ మార్ష్ కూడా సహకరించడంతో లఖ్‌నవూ గట్టిగానే ప్రతీకారం తీర్చుకుంది.**

**హైదరాబాద్:** ప్రత్యర్థి జట్లపై విరుచుకుపడే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సొంత మైదానంలో షాక్ తగిలింది. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో 286 రన్స్ చేసిన జోష్‌లో ఉన్న ఆ జట్టును లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నేలకు దించింది. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షో కనబర్చిన లఖ్‌నవూ 5 వికెట్ల తేడాతో గెలిచింది. పేసర్ శార్దూల్ ఠాకూర్ 4 వికెట్లతో అదరగొట్టగా, బ్యాటింగ్‌లో నికోలస్ పూరన్ (26 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 70) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ముందుగా సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. హెడ్ (28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 47), అనికేత్ (13 బంతుల్లో 5 సిక్సర్లతో 36), నితీశ్ (28 బంతుల్లో 2 ఫోర్లతో 32), క్లాసెన్ (17 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 26) రాణించారు. ఛేదనలో లఖ్‌నవూ 16.1 ఓవర్లలోనే 5 వికెట్లకు 193 పరుగులు చేసి గెలిచింది. మార్ష్ (31 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 52), సమద్ (8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 22 నాటౌట్) ఆకట్టుకున్నారు. కమిన్స్‌కు 2 వికెట్లు దక్కాయి. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’గా శార్దూల్ ఠాకూర్ నిలిచాడు.

**పూరన్ పూనకం:** ఛేదనలో రైజర్స్ బౌలర్లను పూరన్ ఆడేసుకున్నాడు. ఓపెనర్ మార్క్రమ్ (1) మరోసారి విఫలమైనా.. మరో ఓపెనర్ మార్ష్‌తో కలిసి పూరన్ స్కోరును రాకెట్ వేగంతో ముందుకు తీసుకెళ్లాడు. రెండో ఓవర్‌లోనే క్రీజులోకి వచ్చిన పూరన్ ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా చెలరేగాడు. మూడో ఓవర్‌లో 4,6,6తో 17 రన్స్ రాబట్టగా.. తర్వాతి ఓవర్‌లో మార్ష్ రెండు సిక్సర్లతో 18 రన్స్ అందించాడు. అభిషేక్ ఓవర్‌లో పూరన్ మరో రెండు సిక్సర్లతో లఖ్‌నవూ పవర్‌ప్లేలో 77/1 స్కోరుతో మెరుగైన స్థితిలో నిలిచింది. పూరన్ తన జోరును కొనసాగిస్తూ ఏడో ఓవర్‌లో 6,6,4తో 18 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. తాజా సీజన్‌లో ఇదే ఫాస్టెస్ట్. అయితే పూరన్ తుఫాన్ ఆటకు కమిన్స్ 9వ ఓవర్‌లో ఎల్బీతో బ్రేక్ వేశాడు.

## చెలరేగిన పూరన్ శార్దూల్‌కు నాలుగు వికెట్లు




దీంతో రెండో వికెట్‌కు 43 బంతుల్లో 116 పరుగుల మెరుపు భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత మార్ష్ రెండు వరుస ఫోర్లతో 29 బంతుల్లో ఫిఫ్టీని పూర్తి చేసి కమిన్స్‌కే చిక్కాడు. స్వల్ప వ్యవధిలో బదోని (6), పంత్ (15) అవుటైనా అప్పటికే జట్టు విజయం ఖాయమైంది. అబ్దుల్ సమద్ 15వ ఓవర్‌లో 4,6.. 16వ ఓవర్‌లో 6,4తో ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో మరో 23 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

**కట్టడి చేశారు:** టాస్ గెలిచిన లఖ్‌నవూ కెప్టెన్ పంత్.. రైజర్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించడంతో ఇక పరుగుల వరదే అనే భావనలో స్టేడియం హోరెత్తిపోయింది. అయితే పంత్ నమ్మకాన్ని బౌలర్లు వమ్ము చేయలేదు. ఆరంభంలో పేసర్లు శార్దూల్, మధ్య ఓవర్లలో ప్రిన్స్ యాదవ్ విశేషంగా రాణించి రైజర్స్‌ను కట్టడి చేశారు. ఇన్నింగ్స్ చివరి 15 బంతుల్లోనైతే లఖ్‌నవూ ఒక్క బౌండరీ కూడా ఇవ్వలేదు. హెడ్, అనికేత్ బాదుడు రైజర్స్ స్కోరులో కీలకంగా నిలిచింది. మూడో ఓవర్‌లో పేసర్ శార్దూల్ వరుస బంతుల్లో ఓపెనర్ అభిషేక్ (6),




గత మ్యాచ్ సెంచరీ హీరో ఇషాన్‌ను గోల్డెన్ డకౌట్ చేసి రైజర్స్‌కు ఝలకిచ్చాడు. అయినా మరో ఓపెనర్ హెడ్ మాత్రం దూకుడు ఆపలేదు. తర్వాతి ఓవర్‌లోనే 6,6,4తో 18 రన్స్ రాబట్టాడు. ఆరో ఓవర్ తొలి బంతికి హెడ్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను పూరన్ వదిలేయగా.. ఐదో బంతికి క్లిష్టమైన రిటర్న్ క్యాచ్‌ను స్పిన్నర్ బిష్ణోయ్ అందుకోలేకపోయాడు. పవర్‌ప్లేలో రైజర్స్ 62/2తో నిలిచింది. ఇక హెడ్ మరింత ప్రమాదకరంగా మారకముందే 8వ ఓవర్‌లో ఫుల్లర్ లెంగ్త్ బాల్‌తో పేసర్ ప్రిన్స్ బౌల్డ్ చేశాడు. అప్పటికే మూడో వికెట్‌కు

61 పరుగుల భాగస్వామ్యం జత చేరింది. అనంతరం పరుగులు కూడా నెమ్మదించగా, క్రీజులో ఉన్న నితీశ్ ఆచితూచి ఆడాడు. అలాగే 11వ ఓవర్‌లో అతను అంపైర్ కాల్‌తో ఎల్బీ నుంచి తప్పించుకున్నాడు. స్పిన్నర్ దిగ్వేష్ ఓవర్‌లో సిక్సర్ బాదిన క్లాసెన్ అనూహ్యంగా రనౌటయ్యాడు. 12వ ఓవర్‌లో నితీశ్ రిటర్న్ క్యాచ్‌ను అందుకునే క్రమంలో

ప్రిన్స్ చేతికి తగిలిన బంతి నాన్‌స్ట్రయిక్ ఎండ్‌లో వికెట్లను గిరాటేయడంతో క్లాసెన్ పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది. అటు ఒత్తిడికి లోనైన నితీశ్ భారీ షాట్‌కు వెళ్లి బిష్ణోయ్ ఓవర్‌లో బౌల్డయ్యాడు.

అయితే ఎవరి అంచనాలో లేని అనికేత్ మాత్రం 15, 16వ ఓవర్లలో రెండు వరుస సిక్సర్లతో స్కోరును పరిగెత్తించాడు. అదే జోరులో మరో షాట్‌కు వెళ్లి మిల్లర్‌కు చిక్కాడు.

ఆ వెంటనే అభినవ్ (2)ను శార్దూల్ అవుట్ చేశాడు. ఇక కమిన్స్ (4 బంతుల్లో 3 సిక్సర్లతో 18) తానెదుర్కొన్న తొలి మూడు బంతులను సిక్సర్లుగా మలిచి అదుర్స్ అనిపించినా నాలుగో బంతికి వెనుదిరిగాడు. ఇక 19వ ఓవర్‌లో శార్దూల్ మూడు పరుగులే ఇచ్చి షమి (1)ని వెనక్కి పంపి 4 వికెట్లను పూర్తి చేసుకోగా, ఆఖరి ఓవర్‌లో అవేశ్ ఏడు పరుగులే ఇవ్వడంతో రైజర్స్ స్కోరు 200లోపు ముగిసింది.

## ధోనీని చూసే నేర్చుకున్నా: గుకేశ్



చెన్నై: ఎంత ఒత్తిడిలోనైనా ప్రశాంతంగా ఉండగలగడం భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ మహేంద్రసింగ్ ధోనిని చూసే నేర్చుకున్నానని చెస్ ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ తెలిపాడు. “ఒత్తిడిలో ఎలా ఉండాలనే విషయంలో మహేంద్రసింగ్ ధోనినే స్ఫూర్తి. నేను అన్నింటికి ఎక్కువగా స్పందించను. ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోగలను. నా కెరీర్‌పై ధోని ప్రభావం ఎంతో ఉంది” అని గుకేశ్ తెలిపాడు. శ్రీలంకతో 2011 ప్రపంచకప్ ఫైనల్లో ధోని సిక్స్‌తో మ్యాచ్‌ను ముగించిన తీరు తనకు ఎప్పుడూ గుర్తుండే విషయమని గుకేశ్ అన్నాడు. “2011 ప్రపంచకప్ ఫైనల్ ప్రతి భారత అభిమానికి ఓ మధురస్మృతి. ఫైనల్లో సిక్స్ కొట్టి మహి భారత్‌ను గెలిపించిన తీరు ఎప్పుడూ గుర్తుంటుంది” అని గుకేశ్ పేర్కొన్నాడు. గతేడాది డింగ్ లీరెన్‌పై గెలిచి గుకేశ్ ప్రపంచ ఛాంపియన్ అయిన సంగతి తెలిసిందే. భారత్ తరఫున విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత అతడికే దక్కింది.



## చెన్నై కోట బద్దలు కొట్టేనా!

వేదిక : చెన్నై రా.7.30

చెన్నై- బెంగళూరు

చెన్నై: ఐపీఎల్ మొదలై 18 ఏళ్లు అయితే.. 17 ఏళ్ల నుంచి చెన్నై గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలవలేదు. 2008 తొలి ఐపీఎల్‌లో చివరిగా చెపాక్‌లో విజయాన్ని రుచి చూసింది ఆర్సీబీ. తాజా సీజన్లోనైనా ఇక్కడ గెలవగలదా అన్నది ఆసక్తికరం. ఈ నేపథ్యంలో శుక్రవారం చెపాక్‌లో చెన్నైతో బెంగళూరు తలపడబోంది. ఈ సీజన్‌ను చెన్నై, ఆర్సీబీ విజయాలతో మొదలుపెట్టాయి. అదే జోరు కొనసాగించాలని రెండు జట్లూ పట్టుదలగా ఉన్నాయి. ఆర్సీబీ తరఫున కృనాల్ పాండ్య.. చెన్నై జట్టులో నూర్ అహ్మద్ తొలి మ్యాచ్‌లో సత్తా చాటారు. గత కొన్ని సీజన్లతో పోలిస్తే బెంగళూరు బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా కనిపిస్తోంది. కోహ్లితో పాటు కెప్టెన్ రజత్ పాటిదార్, ఫిల్ సాల్ట్, లివింగ్‌స్టన్, జితేశ్‌శర్మ జట్టు బలాన్ని పెంచుతున్నారు. చెపాక్ పిచ్ స్పిన్‌కు అనుకూలం కావడంతో జాకబ్ బెతెల్ లేదా టిమ్ డేవిడ్‌లలో ఒకరిని ఆర్సీబీ జట్టులో చేర్చే అవకాశం ఉంది. స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ ఫిట్‌గా ఉంటే కచ్చితంగా తుది జట్టులో ఆడతాడు. మరోవైపు చెన్నైకి సొంతగడ్డపై తిరుగులేని రికార్డు ఉంది. కెప్టెన్ రుతురాజ్, రచిన్ రవీంద్ర ఫామ్ ఆ జట్టుకు కీలకం. తొలి మ్యాచ్‌లో విఫలమైన శివమ్ దూబె, సామ్ కరన్, దీపక్ హుడా కూడా రాణించాల్సి ఉంది. ముంబయి ఇండియన్స్‌తో తొలి మ్యాచ్‌కు ఫిట్‌నెస్ సమస్యలతో దూరమైన పేసర్ పతిరన ఆడతాడో లేదో చూడాలి. ఈ మ్యాచ్‌లో ధోని ఎలా ఆడతాడో చూడాలి.

## కోహ్లిలో ఆకలి తగ్గలేదు



చెన్నై: కెరీర్‌లో ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఎన్నో ఘనతలు సాధించినా ఇప్పటికీ విరాట్ కోహ్లి తన ఆటను మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతోనే ఉంటాడని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటింగ్ కోచ్ దినేశ్ కార్తీక్ అన్నాడు. “ఈరోజుకు కూడా కోహ్లి ఓ కొత్త షాట్ ఆడదామా అనే ఆలోచనలో ఉంటాడు. అతడిలో ఆట పట్ల ఆకలి తగ్గలేదనడానికి ఇదే నిదర్శనం. విరాట్ ఎప్పటికప్పుడు ఆటను మెరుగుపరుచుకుంటాడు. అందుకే అతడు ప్రత్యేకమైన ఆటగాడిగా నిలిచాడు” అని కార్తీక్ పేర్కొన్నాడు. ఇటీవల స్పిన్ బౌలింగ్‌లోనూ విరాట్ గొప్పగా ఆడుతున్నాడని డీకే తెలిపాడు. “ఛాంపియన్స్ ట్రోఫీలో విరాట్ సత్తా చాటాడు. గతంలో పోలిస్తే స్పిన్ బౌలింగ్‌లోనూ అతడు మెరుగ్గా ఆడుతున్నాడు. దుబాయ్‌లో అతడి ఇన్నింగ్స్‌లే ఇందుకు ఉదాహరణ” అని కార్తీక్ తెలిపాడు. చెన్నైలో బెంగళూరు బ్యాటర్లు విఫలం కావడానికి స్పిన్ పిచ్ కారణం కాదని..ఈసారి మెరుగ్గా ఆడేందుకు ప్రయత్నిస్తామని అన్నాడు.

# అప్పటికి మెస్సి ఆడాలని..



బ్యూనస్ ఎయిర్స్: సూపర్‌స్టార్ లియోనల్ మెస్సి రెండు మ్యాచ్‌లకు దూరమైనా.. దక్షిణ అమెరికా క్వాలిఫయర్స్‌లో సత్తా చాటి 2026 ఫుట్‌బాల్ ప్రపంచకప్‌నకు అర్హత సాధించింది అర్జెంటీనా. అయితే వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్ నాటికి మెస్సి కోలుకుని పునరాగమనం చేస్తాడని ఆ జట్టు ఆశతో ఉంది. “2026 ఫుట్‌బాల్ ప్రపంచకప్‌నకు ఇంకా చాలా సమయం ఉంది. ఏం జరుగుతుందో చూడాలి. మెస్సికి సమయం ఇవ్వాలి. ఏం చేయాలో అతడే నిర్ణయించుకుంటాడు” అని అర్జెంటీనా కోచ్ లియోనల్ స్కాలోని చెప్పాడు. “మెస్సి ఆడితే కచ్చితంగా రెండు, మూడు గోల్స్ అదనంగా కొట్టేవాళ్లం” అని స్ట్రైకర్ జులియన్ అల్వరెజ్ అన్నాడు. “మా జట్టులో నంబర్ 10 మెస్సి బరిలో దిగితే మిగిలిన ప్లేయర్లు కూడా రాణిస్తారు” అని మిడ్‌ఫీల్డర్ డిపాల్ పేర్కొన్నాడు. తాజా క్వాలిఫయర్స్ మ్యాచ్‌లో అర్జెంటీనా 4–1తో బ్రెజిల్‌ను చిత్తు చేసి ప్రపంచకప్ బెర్తు సొంతం చేసుకుంది. అంతకుముందు ఉరుగ్వేపై 1–0తో నెగ్గింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ మెస్సి ఆడలేదు. 2022 ప్రపంచకప్‌లో అర్జెంటీనాను విజేతగా నిలిపిన 37 ఏళ్ల మెస్సి.. ఆరో టోర్నీలో ఆడాలని భావిస్తున్నాడు.



# ఊహకందనన్ని వసూళ్లు సాధిస్తుంది....



ప్రేక్షకుల్ని నవ్వించడంలో విజయం సాధించామన్నారు సూర్యదేవర నాగవంశీ. ఎవరూ ఊహించని స్థాయిలో మా సినిమాకి వసూళ్లు వస్తాయన్నారు. ఆయన సమర్పణలో రూపొందిన చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. విజయవంతమైన 'మ్యాడ్'కి కొనసాగింపుగా రూపొందగా, సంగీత్ శోభన్, నార్నె నితిన్, రామ్ నితిన్ కథానాయకులుగా నటించారు. కల్యాణ్ శంకర్ దర్శకుడు. హారిక సూర్యదేవర, సాయిసౌజన్య నిర్మాతలు. శుక్రవారమే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా చిత్రబృందం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించింది. నాగవంశీ మాట్లాడుతూ "థియేటర్లన్నీ హౌస్‌ఫుల్ అవుతూ భారీ స్థాయిలో ప్రారంభ వసూళ్లు వస్తున్నాయి. ప్రేక్షకుల్ని నవ్వించడం కోసమే ఈ సినిమా తీస్తున్నామని ముందు నుంచీ చెబుతూ వచ్చాం. ఈ వేసవిలో అందరికీ నవ్వులు పంచుతుంది" అన్నారు. నిర్మాత హారిక సూర్యదేవర మాట్లాడుతూ "యువతరమే కాకుండా, కుటుంబ ప్రేక్షకులు కూడా సినిమాకి వస్తున్నారు" అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కల్యాణ్ శంకర్, నటి ప్రియాంక జవాల్కర్ పాల్గొన్నారు.


# విజయాలు సాధించడమే సక్సెస్ కాదు..



గత కొన్ని రోజులుగా సిడ్నీలో పర్యటిస్తున్నారు నటి సమంత . ఇటీవల అక్కడ జరిగిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ సిడ్నీలో ఆమె పాల్గొన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ కెరీర్‌లో రాణించడంపై మాట్లాడారు. సక్సెస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సక్సెస్ అంటే విజయాలు సాధించడం మాత్రమే కాదని.. సామాజిక పట్టింపులు, కట్టుబాట్ల నుంచి విముక్తి పొందడమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా జీవించడం, మూస ధోరణి భావనలను సవాలు చేయడం గురించి ఆమె హైలైట్ చేస్తూ మాట్లాడారు.

"నా దృష్టిలో సక్సెస్ అంటే స్వేచ్ఛ, స్వతంత్రం. నేను విజయవంతమయ్యానని ఇతరులు చెప్పేవరకు వేచి ఉండను. సక్సెస్ అంటే.. మనకు నచ్చినవిధంగా జీవించడం అలాగే, మన అభిరుచికి తగ్గట్టుగా పనులు చేయడం. అంతేకానీ, మహిళలను ఒకచోట బంధించి ఇది చేయాలి? ఇది చేయకూడదు అని చెప్పడం కాదు. నిజ జీవితంలో ఎన్నోరకాల పాత్రలను పోషిస్తూ అన్నింటిలో సమర్థంగా రాణించగలగడమే సక్సెస్" అని సమంత తెలిపారు. కెరీర్ పరంగా తాను నిర్మాతగా మారడంపైనా ఆమె మాట్లాడారు. నూతన టాలెంట్, అద్భుతమైన కథలను ప్రేక్షకులను అందించేందుకే తాను నిర్మాణరంగంలోకి అడుగుపెట్టానని అన్నారు.

# సూపర్ హీరో జానర్‌లో..



కథానాయకుడు రవితేజ 'మాస్ జాతర'తో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా ముగింపు దశలో ఉంది. ఈలోగానే రవితేజ తన తదుపరి చిత్రం కోసం కిశోర్ తిరుమలతో పాటు 'మ్యాడ్' ఫేమ్ కల్యాణ్ శంకర్ చెప్పిన కథలకు పచ్చజెండా ఊపినట్లు వార్తలొచ్చాయి. అయితే ఇప్పుడీ రవితేజ – కల్యాణ్‌ల ప్రాజెక్ట్‌కు సంబంధించి అధికారికంగా స్పష్టత వచ్చింది. దీన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో నిర్మించనున్నట్లు సూర్యదేవర నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇది సూపర్ హీరో జానర్‌లో సాగే సోషియో ఫాంటసీ చిత్రంగా ఉంటుందని తెలియజేశారు. మరి ఇది కిశోర్ తిరుమల సినిమా కన్నా ముందుగా సెట్స్‌పైకి వెళ్తుందా? లేక దాని తర్వాత ప్రారంభమవుతుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇక ప్రస్తుతం సితార సంస్థలో రవితేజ చేస్తున్న 'మాస్ జాతర' ఈ వేసవిలోనే థియేటర్లలోకి రానుంది. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత రానుంది.

# పూరీ జగన్నాథ్ చిత్రానికి నో చెప్పా..



వివాహం తర్వాత కూడా కెరీర్‌లో రాణిస్తున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్ . తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారామె. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మోడలింగ్ రోజుల్లో దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి తనకు పెద్దగా ఏమీ తెలియదన్నారు. తొలి సినిమా అవకాశం వచ్చినప్పుడు ఈ పరిశ్రమ గురించి తెలియక ఆసక్తి చూపించలేదన్నారు. పూరీ జగన్నాథ్ చిత్రానికి కూడా నో చెప్పానని వెల్లడించారు. "కాలేజ్‌లో చదువుకుంటూనే మోడలింగ్ చేశా. ఆ సమయంలో నా ఫొటోలు చూసి కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి తొలి సినిమా అవకాశం వచ్చింది. నిజం చెప్పాలంటే అప్పట్లో నాకు దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి పెద్దగా పరిచయం లేదు. అక్కడి చిత్రాలూ చూడలేదు. దాంతో అవకాశం వచ్చినప్పుడు మొదట ఎంతో ఆలోచించా. వాళ్లు నా తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో 'గిల్లి'లో యాక్ట్ చేశా. సినిమా షూటింగ్ వల్ల చదువు విషయంలో కాస్త సమస్యలు తలెత్తాయి. తొలి చిత్రంతోనే నటన ఎంతగానో నచ్చింది. చదువు పూర్తి చేసి సినిమాల్లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నా" "తొలి సినిమా విడుదలయ్యాక పూరీ జగన్నాథ్ నుంచి ఫోన్ వచ్చింది. ఆయన 70 రోజులు డేట్స్ అడిగారు. దానికి నేను అంగీకరించలేదు. కాలేజ్ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానన్నట్లు చెప్పాను. ఎందుకంటే, సినిమాల్లో ఎన్ని రోజుల వర్క్ ఉంటుందనేది అప్పట్లో నాకు పెద్దగా తెలియదు కాబట్టి అలా మాట్లాడాను. నా ఇబ్బందిని ఆయన అర్థం చేసుకున్నారు.




# 'రాబిన్‌హుడ్' బలం స్వచ్ఛమైన వినోదమే!

ఈ ఉగాదికి కుటుంబమంతా కలిసి చూసే ఓ మంచి వినోదాత్మక చిత్రం మా 'రాబిన్‌హుడ్' అనీ, థియేటర్లలో ప్రేక్షకులు ఆస్వాదిస్తున్న తీరు ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు వెంకీ కుడుముల. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రాబిన్‌హుడ్'. నితిన్, శ్రీలీల జంటగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మించారు. శుక్రవారమే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేస్తూ చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. వెంకీ కుడుముల మాట్లాడుతూ "రెండు థియేటర్లని సందర్శించి ప్రేక్షకుల స్పందనని గమనించాం. చిన్న పిల్లలు కూడా సినిమాని చాలా బాగా ఆస్వాదిస్తున్నారు. నితిన్ నటన, రాజేంద్రప్రసాద్ – వెన్నెల కిశోర్ కామెడీ, కథలో మలుపులు, డేవిడ్ వార్నర్ సందడి ప్రేక్షకుల్ని ఎంతగానో మెప్పిస్తోంది" అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ "మంచి కథతోపాటు, అందమైన పాటలు, హాస్యం ఉన్న చిత్రమిది. యువతరం, కుటుంబ ప్రేక్షకులు అనే తేడా లేకుండా అందరినీ మెప్పిస్తోంది. స్వచ్ఛమైన వినోదమే ఈ సినిమాకి బలం. ప్రతి షోకీ వసూళ్లు పెరుగుతున్నాయి. ఈ పండగకి మా 'రాబిన్‌హుడ్' విజేతగా నిలుస్తాడు" అన్నారు.

# మెగా ఫోన్ పట్టనున్న స్టార్ హీరో..

హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కిన 'క్రిష్' సిరీస్ సినిమాలు మంచి ప్రేక్షకాదరణతో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించాయి. ఇప్పటికే విడుదలైన మూడు భాగాలు భారీ విజయాన్ని అందుకోగా నాలుగో భాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఇప్పుడు ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తూ ఈ సినిమా గురించి అప్‌డేట్ పంచుకున్నారు హృతిక్ తండ్రి, దర్శకుడు రాకేశ్ రోషన్. 'క్రిష్ 4'కు హృతిక్ దర్శకత్వం వహించనున్నట్లు స్పష్టంచేశారు. "25 ఏళ్ల కిత్రం నిన్ను యాక్టర్‌గా ఇండస్ట్రీకి పరిచయం చేశాను. ఇప్పుడు మళ్లీ 25 ఏళ్ల తర్వాత ఆదిత్యచోప్రా, నేను కలిసి నిన్ను డైరక్టర్‌గా పరిచయం చేస్తున్నాం. దర్శకుడిగానూ నువ్వు ఎన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. ప్రతిష్టాత్మకమైన 'క్రిష్ 4'కు నువ్వు దర్శకత్వం వహించడం ఆనందంగా ఉంది" అని రాకేశ్ రోషన్ పోస్ట్ పెట్టారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,